
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు







# ధాన్య కొనుగోళ్లకు.. సమాయత్తం

## 336 ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి నిర్ణయం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఈ ఏడాది సకాలంలో భారీ వర్షాలు కురవడం, ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండడం, భూగర్భ నీటిమట్టం పెరగడం, జూలై మాసంలోనే సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడం తో రైతులు అదునులో వరి నాట్లు వేశారు. అనుకున్న సమయానికి ముందుగానే వానాకాలం వ్యవసాయ పనులు పూర్తి చేశారు. యూరియా కోసం ఇబ్బందులు పడ్డప్పటికీ నాట్లు మాత్రం సకాలంలో వేసి అధిక దిగుబడి సాధన కై దృష్టి సారించారు. ప్రారంభంలో యూరియా కొరతతో ఇబ్బందులు పడ్డ రైతులు ఆ తర్వాత సమస్య నుండి బయటపడ్డారు. వానాకాలం సీజన్లో వరి సాగుచేసిన రైతులు యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు క్యూ కట్టారు. ఒక బస్తా యూరియా కోసం పడరాని పాట్లు పడ్డారు. వరి పైర్ల ఎదుగుదల నిలిచిపోతుందేమోనని ఆందోళన చెందారు. ఎట్టకేలకు ప్రభుత్వము రైతులకు కొంత మేరకు యూరియాను సకాలంలో అందించటంతో ఆశించిన దిగుబడి సాధిస్తామని నమ్మకం రైతుల్లో ఏర్పడింది.

2 లో..

- జిల్లా వ్యాప్తంగా 10,30,868 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా
- మద్దతు ధరను ప్రకటించిన ప్రభుత్వం
- జిల్లాల సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు
- అక్టోబర్ మొదటి వారంలోని కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు



2 లో..

# పోలీస్ కంట్రోల్ రూమ్‌పై విస్తృత ప్రచారం చేయాలి

### పోలీసులు ఫిట్నెస్‌ను రక్షించుకోవాలి
### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

నేరాల నియంత్రణ, సుపరిపాలనకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీసు కాప్స్ ఫిట్ నెస్ కేంద్రాన్ని, సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో 24 గంటలు పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమం ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతినెల పోలీసులకు సరుకుల కొనుగోలులో ఆదా చేసేందుకుగాను సబ్సిడీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి పోలీసు తప్పనిసరిగా ఫిట్ నెస్ ని రక్షించుకోవాలన్నారు. పోలీస్ క్యాంటీన్ వల్ల జిల్లాలో సుమారు 1500 మంది పోలీస్ సిబ్బందికి మేలు కలుగుతుందన్నారు. తెలంగాణ పోలీస్ దేశానికి ఆదర్శం అని అలాంటి పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ



2వ పేజీలో..

# ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగిపోవాలని, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నారు. శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం కొండ చుట్టూ ఆయన గిరిప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా కొండపైకి వెళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని హరీష్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు హరీష్ రావుతో

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

### భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు
### డిసెంబర్ 1 నుండి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం
### రిజర్వేషన్ల కేటాయింపు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలో 2,620 మద్యం



2 లో..

# ధాన్యం కొనుగోలుకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ వానాకాలం సీజన్లో ఆశించిన దానికంటే ఎక్కువ వరి పంట దిగుబడి వస్తుందని అధికారులు కూడా భావించి ముందస్తుగానే ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అక్టోబర్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. జిల్లాలో 336 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు నిర్ణయించారు. ఐకెపి ఆధ్వర్యంలో 168, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో 132, డీసీఎంఎస్ పరిధిలో 9, మెప్మా పరిధిలో 12, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. ఈ వానాకాలం సీజన్ లో జిల్లా వ్యాప్తంగా 10 లక్షల 30 వేల 868 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానున్నట్లు అధికారులు అంచనా వేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 4,30,880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనేందుకు ప్రణాళిక రూపొందించాలని వివిధ ప్రభుత్వ ఏజెన్సీలను కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన ధాన్యాన్ని మిల్లర్లు, ట్రేడర్ల ద్వారా కొనుగోలు చేయనున్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. సన్న రకం ధాన్యానికి, దొడ్డు రకధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఏ గ్రామంలో ఏ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారో స్పష్టంగా తెలియజేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వనున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా వచ్చే దాన్యంపై ప్రణాళికను రూపొందించుకుంటున్నారు. గతంలో జరిగిన తప్పిదాలు ఇక జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో వ్యవసాయ శాఖ తోపాటు ఇతర అధికారులు కూడా జాగ్రత్త పడుతున్నారు. ధాన్యం కొనుగోలులో తప్పులు దొర్లితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించడంతో పకడ్బందీ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. కేంద్రాలను ప్రారంభించిన నాటికి టార్పాలిన్ లు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, గన్నీ బ్యాగులు సిద్ధం చేస్తున్నారు. ఈ సంవత్సరం కోటి 77 లక్షల 2 వేల గన్నీ బ్యాగులు అవసరం కాగా ప్రస్తుతం 43 లక్షల 10 వేల 610 గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. ఇంకా 64 లక్షల 61 వేల 390 గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయి. కేంద్రాల ప్రారంభం నాటికి అవసరం ఉన్న గన్నీ బ్యాగులన్నీ తెప్పించి సిద్ధం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రవాణా సౌకర్యానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని వెహికల్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సెల్ లో ట్రాన్స్పోర్ట్, పౌరసరఫరాల, జిల్లా మేనేజర్ ఉంటారు. ప్రతిరోజు ఏ వాహనం ఎక్కడికి వెళ్తుంది మానిటరింగ్ చేసి వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తారు. రైతులు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ముందే అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మిల్లర్లు ధాన్యం కొనుగోలు సందర్భంగా బ్యాంకు గ్యారంటీలను ముందే ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం తీసుకునే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొనుగోళ్లు ప్రారంభానికి ముందే బ్యాంకు గ్యారెంటీ పత్రాలను మిల్లర్లు అందజేయాలి. బ్యాంకు గ్యారెంటీ ఇవ్వని మిల్లర్లకు ధాన్యం ఇవ్వవద్దని ప్రభుత్వము నిర్ణయించింది. ధాన్యానికి ప్రభుత్వము మద్దతు ధర ప్రకటించింది. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు 2,389 రూపాయలు మద్దతు ధర ప్రకటించారు. సాధారణ రకానికి 2,369 రూపాయలు మద్దతు ధర ప్రకటించారు. ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు అదనంగా బోనస్ ఇవ్వనున్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి రాకుండా జిల్లాల సరిహద్దుల్లో అంతర్రాష్ట్ర చెక్పోస్టులను ఏర్పాటు చేస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో ఈ చెక్ పోస్టులను ఏర్పాటు చేయనున్నారు. నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్, వాడపల్లి, సూర్యాపేట జిల్లాలో రామాపురం క్రాస్ రోడ్డు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని అన్నారం చెక్ పోస్ట్, చింతలపాలెం మండలంలో దొండపాడు, మట్టపల్లి బ్రిడ్జి, చింతియాల బల్లకట్టు సమీపంలో అంతర్ రాష్ట్ర చెక్పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాల తో పర్యవేక్షణ చేయనున్నారు. కాగా నల్లగొండ జిల్లాలో కూడా అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 13.44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మిల్లర్లు కొనుగోలు చేసుకోగా, రైతులు తమ అవసరాలకు ఉంచుకోగా మిగిలిన 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా రూపొందించారు. ఈసారి మాత్రం ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలను తీసుకుంటున్నారు. ఇప్పటినుండే జిల్లా స్థాయిలో అధికారులు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# పోలీస్ కంట్రోల్ రూమ్ పై విస్తృత ప్రచారం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సిద్ధంగా ఉంటామన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసాను మరింత ముందుకు తీసుకెళ్లాలని శాంతిభద్రతల పరిరక్షణలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యంగా మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మహిళల పట్ల అసభ్యకరంగా అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, గంజాయి నిర్మూలనకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలను కల్పించాలని విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని నకిలీ విత్తనాల పట్ల చౌకధర దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణా కాకుండా చెక్ పోస్ట్ లను పటిష్టం చేయడమే కాకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ పరియడ్ గ్రౌండ్ నిర్మాణానికి గాను ప్రభుత్వం ద్వారా 30 లక్షలు రూపాయలు నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసా ద్వారా మారుమూల గ్రామాల ప్రాంతాలకు వెళ్లి ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు శాంతిభద్రతలు అందిస్తున్నామని రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా 2025 సంవత్సరంలో తగ్గించామని గంజాను అరికట్టడంలో భాగంగా 110 కిలోల గంజా ను స్వాధీనం చేసుకున్నామని సైబర్ నేరాల నియంత్రణ తగ్గిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, అదనపు ఎస్పి, డీఎస్పీలు పోలీస్ సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాటు మాజీ ప్రజా ప్రతినిధులకు వేద ఆశీర్వచనం అందజేశారు.. ఆయన వెంట గిరి ప్రదక్షిణలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత , బూడిద భిక్షమయ్య గౌడ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , మాజీ డిసిసిబి చైర్మన్ ,టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కల్లూరి రాంచంద్రారెడ్డి, కసిరెడ్డి, ఫైళ్ల సత్యనారాయణ రెడ్డి, మధుసూదన రెడ్డి, సందిల్ల భాస్కర్ , ఇమ్మడి రామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్, తోటకూరి బీరయ్య, కసావు శ్రీనివాస్ , అంకం నరసింహ తదితర వేలాదిమంది పార్టీ శ్రేణులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా రిజర్వేషన్ల కేటాయింపు

సూర్యాపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 202527 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన ఛాంబర్లో సూర్యాపేట జిల్లాలో ఉన్న (93) వైన్ షాప్ లకు సంబంధించిన రిజర్వేషన్ కేటాయింపుల కై




శుక్రవారం జారీ చేయనున్న నోటిఫికేషన్ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, జిల్లా అబ్కారీ అధికారి లక్ష్మా నాయక్, ఎస్ టి వెల్ఫేర్ అధికారి శంకర్, ఎస్ సి వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, బి సి వెల్ఫేర్ అధికారి నరసింహారావు లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ టి లకు ( 3 షాపులు), ఎస్ సి లకు (10 షాపులు), గౌడ్స్ కు (27 షాపులు) తక్కిన 53 షాపులు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరి కి కేటాయించినట్లు తెలిపారు. 93 నెంబర్ల బాక్స్ లో వేసి లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని, ఎస్టిలకు షాపు నెంబర్లు 34,85,02, కేటాయించటం జరిగిందని, ఎస్ సి లకు షాప్ నెంబర్లు 72, 10, 39, 61, 16, 50, 73, 28, 22, 81లు కేటాయించటం జరిగిందని, గౌడ వర్గానికి 80, 24, 57, 52, 23, 41, 47, 19, 76, 04, 51, 18, 25, 77, 26, 89, 08, 44, 36, 07, 88, 49, 06, 60, 32, 43, 40 షాపుల నెంబర్లు లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు తెలిపారు. షాపుల కేటాయింపు ప్రక్రియమొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో అబ్కారీ సి ఐ లు మల్లయ్య, నాగార్జున రెడ్డి, శంకర్, రజిత, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పల్లెను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్

భువనగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



ప్రతి పల్లెను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎం హను మంతరావు అన్నారు. భువనగిరి మండలం అనంతారం గ్రామం లో స్వచ్ఛతాహీ సేవ 2025" స్వచ్ఛోత్సవ్ పక్షోత్స వాల లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి శ్రమదానం చేసి స్వచ్ఛతపై అవగాహన కల్పిం చారు. ఈ సం దర్భంగా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి శుభ్రతతోనే ప్రారంభమవుతుందని, ప్రతి కుటుంబం తమ ఇల్లు మాత్రమే కాకుండా చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన స్వచ్ఛ శ్రామికుల సేవలను అభినందిస్తూ, వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామంలో వ్యర్థాల తొలగింపు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణతో పాటు పర్యావరణ హితమైన పండుగల నిర్వహణ అవసరాన్ని అధికారులతో కలిసి వివరించారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణానుకూలమైన పదార్థాలను వాడాలని, పచ్చదనం పెంపు కార్యక్రమాలకు గ్రామస్థులు సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామస్తుల చేత స్వచ్ఛ గ్రామం ,ఆరోగ్య గ్రామమని ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చితేనే గ్రామ అభివృద్ధి సాధ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ సందర్భంగా కలెక్టర్లతో కలిసి శ్రమదానంలో పాల్గొని రహదారులను శుభ్రత చేపట్టారు.

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

దుకాణాల గాను లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతము నిర్వహిస్తున్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగుస్తుంది. డిసెంబర్ ఒకటవ తేదీన కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయి. కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. దరఖాస్తు రుసుము 2 లక్షల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచింది. ఈ రుసు ము నాన్ రిఫండబుల్ గా నిర్ణయించింది. మద్యం షాపుల కేటాయింపుల్లో 30శాతం రిజర్వేషన్లు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15శాతం షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలకు 10 శాతం షెడ్యూల్ తెగల సామాజిక వర్గాలకు ఐదు శాతం మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. ఫిక్స్ షాప్ టాక్స్ ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటాయిస్తారు. దరఖాస్తు దాఖలు ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు. 1 డిసెంబర్ 2025 నుంచి 30 నవంబర్ 2027 వరకు ఈ మద్యం షాపులు కొనసాగించేలా నిర్ణయించారు. లక్ష జనాభా నుంచి 5 లక్షల జనాభా వరకు 65 లక్షల రూపాయలు లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. 5 లక్షల నుంచి 20 లక్షల జనాభాకు 85 లక్షలు లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. 20 లక్షల పైగా జనాభా కు కోటి పది లక్షలు రూపాయలు లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 202527 సంవత్సరానికి సంబంధించి మద్యం దుకాణాల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో రిజర్వేషన్ల విషయమై చర్చించారు. కలెక్టర్ల సమక్షంలో సంబంధిత శాఖ అధికారులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి రిజర్వేషన్లను పారదర్శకంగా కేటాయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్టీలకు మూడు మద్యం దుకాణాలు, ఎస్సీలకు 10 మద్యం దుకాణాలు, గౌడ్స్ సామాజిక వర్గానికి 27 మద్యం దుకాణాలు, మిగిలిన 53 దుకాణాలు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీకి కేటాయించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కేటాయింపులు పారదర్శకంగా చేశారు. ప్రభుత్వము నిర్ణయించిన మేరకు కొత్త మద్యం దుకాణాలకు టెండర్లకు గాను నోటిఫికేషన్ విడుదల చేసి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. ఈ రిజర్వేషన్ల కేటాయింపులో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అధికారులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. దుకాణాల నంబర్ల కేటాయింపు చేశారు. ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ద్వారా అధిక ఆదాయం వస్తున్న విషయం తెలిసిందే. త్వరలో గ్రామపంచాయతీ, మండల పరిషత్ తదితర స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటు చేయటం మరింత ఆదాయము రానుంది. నేటి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈనెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆ తర్వాత పరిశీలన చేసి అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో కొత్త మద్యం దుకాణాలను ప్రకటిస్తారు. డిసెంబర్ ఒకటి నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభమవుతాయి.

# ఇద్దరు దొంగలను అరెస్టు.

**సుమారు 20 లక్షల విలువైన 18 తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం.**

*సూర్యాపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :*

జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలు నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహా . ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులే టార్గెట్ గా బంగారం చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు సభ్యులు గల ముఠాను అరెస్ట్ చేసిన మోతే పోలీసులు, జిల్లా సి. సి ఎస్ పోలీసులు, పట్టుబడ్డ నిందితుల నుంచి రూ 20 లక్షల విలువ చేసే 18 తులాల బంగారు అభరణాలు, ఒక కారు, సెల్,ఫోన్స్ ,స్వాధీనం,చేసుకున్నారు.ప్రజలు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి విలువైన ఆభరణాలు ఉంటే అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా ఎస్పీ నరసింహ గారు తెలిపారు.2024 సంవత్సరం ఆగస్టు నెల 18 వ తేదిన పులిచింతల అరుంధతి వయసు 50 సంవత్సరాలు తుంగతుర్తి గ్రామము కేతపల్లి మండలం నల్లగొండ జిల్లా మహిళా మోతే మండలంలో విబులాపురం గ్రామంలో తన దగ్గరి బంధువుల పెళ్లికి వెళుతూ తన బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగ్ తో సూర్యాపేటలో బస్సు స్టాండ్ లో ఖమ్మం డిపోకు చెందిన బస్సులో మరో ఇద్దరు చుట్టాలతో కలిసి వెళుతుండగా ఎలాంటి అనానం రాకుండా ఆమె బంగారు ఆభరణాలు దొంగతనం చేశారు. ఆరు తులాల నాలుగు లైన్ బంగారపు గాజులు, మూడున్నర తులాల చేతి కంకణాలు, ఐదు తులాల చంద్రహారం, మూడున్నర తులాల బంగారపు నల్లపూసల గొలుసు మొత్తం గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించకపోయారు అని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. త్వరితగతిన పరిశీలించి నిందితులను పట్టుకోవడం కోసం మునగాల సర్కిల్స్ రామకృష్ణారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు సిసిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకొని అందుబాటులో ఉన్న ఆధారాలతో ఈ కేసులో ముందుకుపోయి నిందితులను గుర్తించి వారి యొక్క కదలికలపై నిఘా ఉంచినారు, కేసు దర్యాప్తులో ఉండగా ఈరోజు ఇద్దరు దొంగలను అరెస్టు చేయడం జరిగినది. 24వ తేదీ బుధవారం రోజు సాయంత్రం 6 గంటల సమయంలో సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై మోతే పోలీస్ స్టేషన్ పరిధి నందు మామిల్లగూడెం టోల్ ప్లాజా వద్ద మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ఒక కారుని ఆపడం జరిగినది కారులో అనుమాదాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది వారి వద్ద సుమారు రూ.20 లక్షల విలువైన 18 తులాల బంగారు ఆభరణాలు గుర్తించారు. ఆభరణాలకు సంబంధించి సరైన ఆధారాలు సమాధానం తెలుపకపోవడంతో అనుమానం వచ్చి మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు తనికి టీం వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగినది. విచారించగా బుద్రాపేట్ గ్రామము కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత నివాసము అల్మాస్గూడ హైదరాబాద్ కు చెందిన 57 సంవత్సరాల మహిళ గారడి జ్యోతి భర్త రామకృష్ణ, హైదరాబాదు బడంగ్ పేటకు చెందిన ,మహమ్మద్ షేక్ సమీర్ 32 సంవత్సరాలు అని గా ఒప్పుకున్నారు, 2024 సం. ఆగస్టు నెలలో సూర్యాపేట నుండి మోతే మీదుగా ఖమ్మం వెళుతున్న ఆర్ టి సి బస్సు నందు ఒక మహిళ వద్ద నుండి బంగారు ఆభరణాలు పెట్టిన హ్యాండ్ బ్యాగ్ ను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. ఏ 1 నిందితురాలు గారడి జ్యోతి పై హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పాత దొంగతనం కేసులు ఉన్నందున ఈ బంగారం అక్కడ అమ్మితే



అనుమానం వచ్చి అరెస్ట్ చేస్తారని దానిని దాచి బుధవారం రోజున ఆంధ్ర ప్రాంతంలో అమ్మాలన్న ఉద్దేశంతో ఏ 3 మహమ్మద్ షేక్ సమీర్ తో కలిసి అతని బాలెనో కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి ఖమ్మం మీదుగా ఆంధ్ర కు వెళ్లాలన్న ఉద్దేశంతో వెళ్ళుచుండగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో మామిళ్లగూడెం వద్ద మోతే పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ దొంగతనంలో వీరిద్దరితో పాటు మరొక వ్యక్తి ఏ 2 దుర్గ అనే మహిళా కూడా ఉన్నారు. ప్రస్తుతం దుర్గ పరారీ లో ఉన్నది ఈమెను కూడా త్వరలో అరెస్టు చేయడం జరుగుతుంది.సుమారు రూ.20 లక్షల విలువైన 18 తులాల బంగారు ఆభరణాలుఒక మారితి బాలేనో కారు.రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం.పట్టుబడిన నిందితులు.ఏ1 గారడి జ్యోతి భర్త రామకృష్ణ, వ.57 సం.లు, బుద్రాపేట్ గ్రామము కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుత నివాసము, అల్మాస్గూడ, హైదరాబాద్.ఏ2 : దుర్గ పరారీలో ఉన్నది,ఏ3 : మహమ్మద్ షేక్ సమీర్ 32 సంవత్సరాలు, బడంగ్ పేట, హైదరాబాద్. గత నేర చరిత్ర : ఏ 1 జ్యోతి పై మహబూబ్నగర్, నల్గొండ, సంగారెడ్డి జిల్లాల్లో 7 దొంగతనం కేసులు ఉన్నాయి, ఏ 2, ఏ 3 పై కేసులు ఎన్ని అనేది పరిశీలిస్తున్నాం అని ఎస్పి తెలిపినారు.ఈ కేసులో బాగా పనిచేసిన, స్సిబ్బందికి,రివార్డ్స్ అందించి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, అప్పటి మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది ఉన్నారు.

,,,,,,,,,,




## కంటి చూపు ఉంటే ప్రపంచాన్ని జయించొచ్చు!! నార్కట్ పల్లి సీఐ కె.నాగరాజు!!



*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :*

కంటి చూపు సక్రమంగా ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చని, ప్రతి ఒక్కరూ కళ్ళ సమస్యలపై దృష్టి సారించాలని నార్కట్ పల్లి సీఐ కె. నాగరాజు అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలల్ వద్ద లయన్స్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట సౌజన్యంతో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో సెల్ ఫోన్ల వాడకం ఎక్కువ కావడం వలన చాలామందిలో కంటి సమస్యల బారిన పడుతున్నారని, ఈ కంటి సమస్యల నివారణకు స్వచ్ఛంద సంస్థలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల కోసం లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని, క్లబ్ సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే మా లయన్స్ క్లబ్ లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. లయన్స్ కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ దేవులపల్లి ఫణికుమార్, శిబిరం నిర్వాహకుడు బాణాల వీరేందర్ చారి పర్యవేక్షణలో వైద్యులు సుమారు 250 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధానకార్యదర్శి రేగులగడ్డ నర్సింహా గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, లయన్స్ బాధ్యులు పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, కంభంపాటి సతీష్, బాలగోని రాజు గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి



*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వనిపాకల, సుంకెనపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక సభ్యుడు పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి వనిపాకలలో బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న, సుంకెనపల్లిలో బీజేవైఎం మండల అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అతి సామాన్య కుటుంబంలో పుట్టి గొప్ప వ్యక్తిగా ఎదిగారన్నారు. మానవతావాదాన్ని ప్రవచించి, బీజేపీకి పునాదులు వేసిన ఆయన సేవలను కొనియాడారు. దీన్‌దయాళ్ చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. ఈకార్యక్రమాలలో బూత్ అధ్యక్షులు పీక మహేష్, బల్గూరి వెంకటేష్ గౌడ్ నాయకులు బాతరాజు రఘు కుమార్, ఆవుల స్వామిగిరి, ఈర్ల సురేందర్, బుంగ వంశీ, దేవనబోయిన రవి, ఆవుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిటివోగా ఎంపికైన డా.లావణ్యకుమారి

*కొండమల్లేపల్లి,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



టిజిపిఎస్సి గురువారం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో కోల్‌ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్ర్యతండాకు చెందిన డా.ఎం. అరుణకుమారి 900మార్కుల కుగాను 467 మార్కులు సాధించి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికయ్యారు. అరుణకుమారి ప్రైవేట్ డెంటల్ డాక్టర్‌గా పని చేస్తూ,భర్త డా.రవీందర్ ప్రోత్సాహంతో ,అత్త సహకారంతో కష్టపడి లక్ష్యాన్ని సాధించినట్లు ఆమె తెలిపారు.ఇద్దరు పిల్లల ఆలనాపాలన చూస్తూ కష్టపడి చదివి గ్రూప్ వన్‌కు ఎంపిక కావడంతో ఆ తండా మాజీ సర్పంచులు మాడ్గుల యాదగిరి, రమావత్ రవినాయక్,మాజీ ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్‌ల తోపాటు తండావాసులు హర్షం వ్యక్తం చేసి ఆమెను అభినందించారు.

## పల్లెనుండి జాతీయ కార్యదర్శిగా ఎదిగిన పల్లా వెంకట్‌రెడ్డి

*మర్రిగూడ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



దేవరకొండ మండలం పడమటిపల్లెనుండి సిపిఐ జాతీయస్థాయి కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి గురువారం ఎంపికయ్యారు.సెప్టెంబర్ 21నుండి 25వరకు చండీగఢ్‌లో సిపిఐ జాతీయ మహాసభలలో జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పల్లా వెంకట్‌రెడ్డి. వెనుకబాటు ప్రాంతంగా పిలువబడే మునుగోడును అభివృద్ధిపథంలో 2004నుండి 2009సంవత్సరంలో తీర్చిదిద్దడంలో ఆయన కృషి మరువలేనిది. తనదైన శైలిలో మునుగోడు నియోజకవర్గంతోపాటు నల్లగొండ జిల్లాలో పార్టీలో క్రీయాశీలకంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఎంతో కృషి చేసినందుకు జాతీయస్థాయిలో కార్యదర్శిగా పదవి వరించినందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదు

*నాంపల్లి,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



అంగన్వాడీ హెల్పర్స్ సమస్యలపై ఉద్యమిస్తుంట అక్రమంగా అరెస్టుచేయడం సరైందికాదని, అరెస్టులతో ఉధ్యమాన్ని ఆపలేరని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమస్యల పరిష్కారానికి చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. సరైన వేతనాలులేక అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని,5జి మొబైల్స్ ఇవ్వాలని,ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినవాటిని అమలు చేయాలని,ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టులు భర్తీ చేయాలని చంద్రమౌళి డిమాండ్ చేశారు.అరెస్టు అయినవారిలో అంగన్వాడీ టీచర్స్ నాంపల్లి ఇందిర,నేర్లకంటి సత్తమ్మ, తదితరులు ఉన్నారు.

## ముందు జాగ్రత్త సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

*మర్రిగూడ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

పత్తిపంటలో ముందు జాగ్రత్త సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ రైతులకు సూచించారు.గురువారం ఆయా గ్రామాలలో పంటను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. పంటలకు తెగులు ఆశిస్తున్న సమయంలో రైతులు వెంటనే స్పందించి మందులను సూచించిన మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు.వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు సోకే అవకాశం ఉందని,ఆరంభంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసు కోవా లని, లేని ఎడల దిగుబడి తగ్గుతుందన్నారు.ఎండు తెగులు నివారణకు రైతులు మొక్కల అడుగుభాగాన మొదళ్లవద్ద కార్బెండజెమ్ లీటరు రెండుగ్రాములు, లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున పోయాలని, ఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఈ ద్రావణాన్ని పోయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సహస్,ఏఈవో శ్రీలత,రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు సేవ చేయలేని కొడుకులు శిక్షార్హులు: ఏసిపి శ్రీనివాస నాయుడు.



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవా

వృద్ధుల కోసం గోల్డెన్ కేర్ కార్యక్రమం చేపడుతున్నట్లు, వృదుల పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతయుతంగా ఉండాలని, తల్లిదండ్రులకు సేవ చేయాలి లేకపోతే కొడుకుల శిక్షార్హులని యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో గోల్డెన్ కేర్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల బాగోగులు చూస్తాం, అండగా ఉంటాం మోరల్ సపోర్ట్ తో పాటు నేరాల బారిన పడకుండా అవగాహన చేస్తామన్నారు. త్వరలో వృద్ధుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సెర్న్ కార్యక్రమాన్ని ఏసిపి శ్రీనివాస్ నాయుడు యాదగిరిగుట్టలో ప్రారంభించారు. పలువురు కి బహుమతులు అందజేశారు. యాదగిరిగుట్ట సిఐ భాస్కర్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ఆగి ఉన్న కారును ఢీకొన్న సిమెంట్ లారీ ఒకరి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు

కట్టంగూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త,





రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన జాతీయ రహదారి హైదరాబాద్ విజయవాడపై చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ అందించిన వివరాల ప్రకారం నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ ప్రాంతానికి చెందిన కందుల లాజరస్ కుటుంబ సభ్యులు నకిరేకల్ నుంచి హైద్రాబాద్ వెళుతుండగా ముత్యాలమ్మగూడెం సమీపంలో చేరుకునేసరికి వారు ప్రయాణిస్తున్న కారు వాహనం టైర్ ఫంక్షన్ అయింది. దీంతో డ్రైవర్ కారును పక్కకు పెట్టి టైర్ మార్చుతుండగా నకిరేకల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు సిమెంటు లోడుతో వస్తున్న సిమెంటు లారీ అతివేగంగా ఆగి ఉన్న కారును ఢీకొనడంతో కారు ముందు నిల్చున్న రెమడాల అద్వితీరియా(14) తీవ్రంగా గాయపడింది. ఆమెతో పాటు మరో ఇద్దరు కూడా తీవ్రంగా గాయపడగా వారిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా అద్వితీరియా మరణించిందని వైద్యులు ధ్రువీకరించినట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారిలో ఏడు సంవత్సరాల అలీన, యూస్సి, లవీణ తదితరులు ఉన్నారు. మృతురాలి తల్లి మెరీనా, ఇతర కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ మేరకు కందుల లాజరస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రవీందర్ వివరించారు.

## మంత్రి పొంగులేటి చొరవతో ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం.!

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 ప్రభాత వార్త)

మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి, ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పర్యటనకు రాగా.. ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు మంత్రి ఆదేశాలు ఇవ్వటంతో విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించేందుకు ఎస్సీ కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించి విద్యుత్తును అందిస్తున్నందుకు పొంగులేటి కి గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలిపారు

## బాల సైదా మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



మునగాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు షేక్ బాల సైదా అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని కోదాడ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మునగాల మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన షేక్ సైదా గురువారం అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో వారి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళి అర్పించి సంతాపం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల సైదా బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, మాజీ జడ్పీటిసి కోల ఉపేందర్, ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మారం .సుధాకర్ రెడ్డి, కొవ్వు మంగయ్య ,లక్ష్మీనారాయణ కోటేష్ ,హనుమయ్య, తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

## కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు

నడిగూడెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

మండలంలో బతుకమ్మ పండుగ వేడుకలు కొనసాగుతున్నాయి. ఐదవ రోజు అయిన గురువారం అట్ల బతుకమ్మ వేడుకలు ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు నిలువెత్తు బతుకమ్మలను రంగురంగు పూలతో పేర్చి ప్రధాన వీధుల్లో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గౌరమ్మకు నైవేద్యం సమర్పించారు. నడిగూడెం, రామాపురం, చాకిరాల, సిరిపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రత్నవరం, వాకిరాల తదితర గ్రామాలలో ఈ వేడుకలు జరిగాయి. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## శ్రీ కాత్యాయని దేవిగా దర్శనం

నడిగూడెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

మండలంలో దేవీ నవరాత్రుల వేడుకలు కొనసాగుతున్నాయి. గురువారం దుర్గాదేవి శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని నడిగూడెం, రామాపురం, చాకిరాల, సిరిపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రత్నవరం తదితర గ్రామాలలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా భక్తశ్రద్ధలతో జరుపుకున్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పూజారులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను కన్నుల విందుగా తిలకించారు. గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## శ్రీ కాత్యాయని దేవిఅవతారంలో అమ్మవారు

మునగాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవి నవరాత్రులు పురస్కరించుకొని నాలుగో రోజు శ్రీ కాత్యాయని దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు. తొమ్మిది రోజులు పాటు నిత్య పూజలు జరుపుతూ అర్చకులు ఆధ్వర్యంలో మహిళలకు కుంకుమార్చన తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.





## నేడు తల్లిదండ్రుల సమావేశం

నడిగూడెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు ఉదయం 10 గంటలకు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్ తెలిపారు . ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా సమావేశంలో పాల్గొంటారన్నారు. విద్యార్థుల హాజరు శాతం, పరీక్షల్లో వారు సాధించిన మార్కులు, కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం తదితర అంశాలపై చర్చించనున్నందున తల్లిదండ్రులంతా తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఆరోగ్య పరీక్షలు

నడిగూడెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరాలకు సంబంధించి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

## మిట్స్ కాలేజ్ లో బతుకమ్మ సంబరాలు



చిలుకూరు సెప్టెంబర్ 25 ప్రభాత వా

మండల పరిధిలోని మిట్స్ కాలేజీలో బీటెక్. బి ఫార్మసీ. పాలిటెక్నిక్. ఎంబీఏ విద్యార్థులు బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయునులు ఉపాధ్యాయులు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ. కరస్పాండెంట్ శ్రీమతి ప్రీతి రెడ్డి. కళాశాల చైర్మన్ మధిర గౌతంరెడ్డి మాట్లాడుతూ మిట్స్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేశవరెడ్డి. వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి. వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేపీ గూడెం యువతికి గ్రూపు I లో డి. ఎస్. పి ఉద్యోగం

చిలుకూరు సెప్టెంబర్ 25 ప్రభాత వా



తెలంగాణ ప్రభుత్వం గురువారం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన దొంతి రెడ్డి లోహిత రెడ్డి డీఎస్పీగా ఉద్యోగం సాధించారు. ఆరు సంవత్సరాలు కష్టపడి ఈ విజయాన్ని అందుకున్నట్లు ఆమె తెలిపారు. కమిషనర్ ఆఫ్ లేబర్గా హైదరాబాదులో పనిచేస్తున్న శ్యాంసుందర్ రెడ్డి కుమార్తె అయినా లోహిత రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*

రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. గురువారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగ భవనంలో సంఘం అధ్యక్షులు కాట్నం యాదగిరి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సంఘం మూడో మహాసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని ఇంటికి పెద్ద దిక్కు చనిపోతే కుటుంబం ఆగమై పోతుందని, శాశ్వత వికలాంగులై కుటుంబం మొత్తం నరకాయాతన పడాల్సి వస్తుంది అన్నారు. గీత కార్మికులకు ఇస్తామన్న ఎక్స్ గేసి ఏళ్ల తరబడి పెండింగ్లో పెడుతున్నారని, ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య కిట్లను వృత్తి చేసే వారందరికీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000, ఎక్స్రే షియా పది లక్షలు, మద్యం షాపుల్లో 25!! పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నర్సి ంగ్ సైదులు, కార్యదర్శిగా కాట్నం పరమేష్, ఉపాధ్యక్షులుగా కాసాని సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వేములకొండ పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు లక్షి మ్మ, సిఐటియు నాయకులు ఆవుతా సైదులు, చెదురుపల్లి రాములు, సైదులు, కాసాని సత్తయ్య, పరమేష్, కల్లు గీత కార్మికులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో మౌలిక వసతుల సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలి



*పెద్దవూర, సెప్టెంబర్ 25 ప్రభాతవా ్త*

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ఆది కర్మయోగి అభ్యాన్ (రెస్పాన్సివ్ గవర్నెన్స్ ప్రోగ్రాం) ద్వారా గిరిజన తండాల్లో మౌలిక వసతుల సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. స్థానిక పెద్దవూర మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు మీటింగ్ హాల్ నందు గురువారం నాడు ఆది కర్మయోగి అభ్యాన్ పథకం కింద విలేజ్ మాస్టర్ ట్రైనింగ్ శిక్షణ శిబిరంను నిర్వహించారు. ఈ ఆది కర్మయోగి పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అయినా దేశవ్యాప్తంగా ఉన్న 10.50 కోట్ల గిరిజన ప్రజానీకానికి 30 రాష్ట్రాల్లో 550 జిల్లాల్లో, 3000 బ్లాక్ లలో ఒక లక్ష గ్రామపంచాయతీలలో, 20 లక్షల మంది గిరిజన ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పును తీసుకువచ్చి వారిని గ్రాస్ రూట్ లెవెల్ నుంచి మంచి చేంజ్ మేకర్స్ గా తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన పథకం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఈ పథకం ద్వారా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా నల్గొండ జిల్లా కలెక్టర్ చేత మన పెద్దవూర మండల కేంద్రంలోని ఫర్వేదుల, పాల్తి తండా, జయరామ్ తండా, తుంగతుర్తి, నాయన వాణికుంట తండా, నిమ నాయక్ తండ, పొట్టి వాని తండా, చింతపల్లి తండా, కుంకుడు చెట్టు తండా, చలకుర్తి గ్రామపంచాయతీలను ఆది కర్మయోగి పథకం ద్వారా ఆది సాతి కేంద్రాలుగా ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. . ఇందులో లైన్ డిపార్ట్మెంట్ లో సంబంధం ఉన్న ఉద్యోగులను, విద్య, మహిళా శిశు సంక్షేమము, డిఆర్డిఏ, జలజీవన్ మిషన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, గిరిజన సంక్షేమ శాఖ సమన్వయంతో ఆ గ్రామాలలో అవసరమయ్యేటువంటి పనులను గుర్తించి, తగిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి, రాబోయే ఐదేళ్ల కాలంలో ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి ఆ గ్రామపంచాయతీలో భాగస్వామ్యం ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులను, టీచర్లను, అంగన్వాడీలను, ఆశా కార్యకర్తలను, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ ను అందరినీ సమన్వయం చేస్తూ జరుపుతున్నటువంటి ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నా రు. గ్రామ అభివృద్ధిలో ఆది కర్మయోగులుగా మనమందరం భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల బ్లాక్ మాస్టర్ ట్రైనర్స్, హెచ్ డబ్ల్యు ఓ కొల్లు బాలకృష్ణ, ఎంఈఓ తరి రాము, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దీక్షి త్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకాయమ్మ, ఏపీఎం రాందాస్ నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సిహెచ్ గిరిధర్, ఆది కర్మయోగి డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ పెద్దవూర మండల వైద్యాధికారి నగేష్, ఎంపిక చేయబడిన గ్రామపంచాయతీలో వారిగా విలేజ్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలి



*. త్రిపురారం. ప్రభాతవార్త:*

మనిషి జీవితం విలువైనదని నిరక్ష ్యమైన డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై తన జీవితాలను నష్టపరచుకోవద్దని ఎస్ఐ కైగూ రి నరేష్ అన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు ప్రమాదాల నివారణపై మిషన్ త్రిబుల్ ఆర్ పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఏఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు భద్రతా చర్యలను పటిష్టంగా అమలుపరుస్తూ సిగ్నలింగ్ వ్యవస్థను పాటిస్తూ పరిమిత వేగంతో వాహనాలు నడపాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. మద్యం, గంజాయి, హెరాయిన్ తదితర మత్తు పదార్థాలను సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురై, శాశ్వత అంగవైకల్యం ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలను వీదుల పాలు చేయవద్దన్నారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, అవసరమైన వాహన దృవ పత్రాలను కలిగి ఉండాలని సురక్షి తంగా గమ్యాన్ని చేరడమే ప్రధానమనే లక్ష్యంతో వాహనదారులు వ్యవహరించాలన్నారు. కళాజాత సభ్యులు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ తదితనులపై పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్, హెడ్ కానిస్టేబుల్ బొంగరాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాలి



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చురుకైన భాగస్వామ్యం వహించాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ లోనే పేరూరు రోడ్డు మైనర్ కెనాల్ వద్ద స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘంలో ఏక్ దిన్ ఏక్ సాథ్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ రహిత పట్టణం బలోపేతానికి అందరూ కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:*



హాలియా మున్సిపాలిటీ బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద మహన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డిలు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాతగా వివరించిన కుకుడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు కుకుడాల సాయి ప్రకాష్ ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్



*పెద్దవూర సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

దసరా సెలవుల్లో భాగంగా పెద్దవూర కేజీబీవీ పాఠశాల విద్యార్థినీ లకు, లెవెల్ ఫోర్ విద్యార్థినీలకు వృత్తి విద్యలో భాగంగా జీవి మాల్ , మిర్యాల గూడెం నందు ఇంటర్ని షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. విద్యార్థులకు వృత్తి విద్య పై పది రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్నెట్ షిప్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ పది రోజులలో వారు ఇంటరక్టివ్ నైపుణ్యం, కస్టమిజింగ్ నైపుణ్యం, క్లోత్ ఎనాలిసిస్, ప్యా కింగ్ నైపుణ్యం, కాస్ట్, డిబేట్,బిల్లింగ్ వంటి నైపుణ్యం నేర్చుకుంటున్నారు. వారి పని విధానాన్ని ఎప్పటికప్పుడు పాఠశాల ప్రత్యేక అధికారి బి జోత్స్న పర్యవేక్షి ంస్తున్నారు. వీరి వెంట వృత్తి విద్యా శిక్షకురాలు కే రజిత వుంటూ సూచనలు ఇస్తున్నారు. . ఇందుకు సహకరిస్తున్న జీవి మాల్ మర్రిగూడ యాజమాన్యానికి, ఇతర సిబ్బందికి, వారిని గైడ్ చేస్తున్న హరికృష్ణ, తీ. సంపత్ జీవి మాల్ స్టాఫ్, పూర్తిగా సహకరించిన తల్లిదండ్రులకు అని ఒక ప్రకటనలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని జోత్స్న కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి



*పెద్దవూర, సెప్టెంబర్ 25 ప్రభాతవా*

పెద్దవూర మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు పర్వేదుల గ్రామానికి చెందిన జూలకంటి జైపాల్ రెడ్డి కళమ్మల కుమారుడు జూలకంటి శేఖర్ రెడ్డి రాణి ఆహ్వానం మేరకు నూతన పట్టు వస్త్రాలంకరణమహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులు షర్మిల, లోకేష్ రెడ్డి లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డిఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,జూలకంటి కరుణాకర్ రెడ్డిశివమ్మ,ఆదిరెడ్డి, చామల సురేందర్ రెడ్డి, శీలం సైదిరెడ్డి, సుధాకర్ రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం, రమావత్ బాబు నాయక్,మంగ్తా నాయక్, పర్వేదుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25*

భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతినీ అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో హైస్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మొక్కలను నాటి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వనం రామంజి, చలమల వెంకట రెడ్డి, అ పట్నం నాగరాజు, శంకర్ ,వెంకటేష్, బ్రహ్మం, సతీష్, శంకర్, శ్రీకాంత్, నరేందర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం..

## గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను కొనసాగిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం ..ముఖ్య నాయకుల సమావేశం లో రాజ్ గోపాల్ రెడ్డి

*మునుగోడు సెప్టెంబర్ 25 ప్రభాత వార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే నిర్వహించేందుకు సన్నాహాలు ఉపందుకున్న నేపథ్యంలో రిజర్వేషన్ల ఖరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అలాగేప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజలకు చేరువైన సన్నబియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లాంటి పథకాల గురించి ప్రజల్లోకి పాజిటివ్ గా తీసుకెళ్లాలని సూచించారు... ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నప్పటికి కొన్ని పూర్తిగా నెరవేర్చకపోవడానికి ఉన్న ఇబ్బందులను ప్రజలకు అర్థమయ్యే విదంగా వివరించాలని అన్నారు..ఓ వైపు ఛిద్రం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని అన్నారు.గత పాలకులు చేసిన పాపాలకే ఇపుడు ఇబ్బంది పడుతున్నామని, ప్రాజెక్టుల పేరు మీద చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతూనే వ్యవస్థను గాడిలో పెడుతున్న తీరును కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఇందిరమ్మ ఇల్లుల మంజూరు లో నెలకొన్న ఇబ్బందులు అధిగమించడానికి నిబంధనల సడలింపు పై ప్రభుత్వంతో మాట్లాడి నిజమైన నిరుపేద అర్హులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని అన్నారు.. గ్రామ స్థాయి లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి అనుసరించాల్సిన అంశాల పై కూలంకషంగా వివరించారు.

# బిజెపి ప్రభుత్వం పేదలకోసం పని చేస్తుంది...

*చండూరు రూరల్,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకోసం పని చేస్తుందని బిజెపి జిల్లా కోశాధికారి కాసాల జనార్థన్‌రెడ్డి అన్నారు.భారతీయ జనతాపార్టీ యందూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మండలంలోని వివిద గ్రామాల్లో మొక్కలు నాటారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోశాధికారి జనార్థన్‌రెడ్డి ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ అంత్యోదయ అనే సిద్ధాంతాన్ని తీసుకొచ్చి పేద ప్రజలకోసం నిరంతరం ప్రతిఘటించిన వ్యక్తి పండిత్ దీన్‌దయాళ్ అని,అట్టడుగున ఉన్న చివరి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా ప్రతి నాయకుడు,కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పేద ప్రజలను పీడిస్తుందని,వారికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,మాదగోని నాగార్జున,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్,సీనియర్ నాయకులు ఆవుల



వెంకన్నయాదవ్,బూత్ అధ్యక్షుడు కటుకూరి రామలింగం,పల్లపు స్వామి,నాయకులు మాదగోని సురేష్,కొండా విఘ్నేష్,ఆవుల కిరణ్, ఆవుల నవీన్,నరాముల సందీప్,నారాముల భూపాల్,గెలగోని గణేష్,హన్మత్ ల్మోక్;ఆవుల అశోక్,ఆవుల శ్రీకాంత్,రాపోలు సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు



*చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి,సిద్ధాంతకర్త పండిత్ దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా గురువారం భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్‌లో గల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రమశిక్షణ,సమయపాలన కలిగిన నేతగా పార్టీ అభివృద్ధికోసం పటిష్టమైన పునాదులు వేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు.దేశపురోగతిపై మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో దీన్ దయాళ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిఎస్టీ తగ్గింపు చేసి దేశపౌరుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.సేవాపక్షంలో భాగంగా బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం,జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,కళ్లెం సురేందర్‌రెడ్డి,సామ వెంకట్‌రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్,ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్,పులకరం నాగరాజు,పల్లెగోని చంద్రమౌళి,కోశాధికారి మంచుకొండ సాగర్,బూత్ అధ్యక్షుడు తోకల రవీందర్,దోటి కిరణ్,గన్నవరం నాగరాజు,పున్న అరుణోదయ, కారింగు శంకరయ్య,కారింగు రాజు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాల్ ఉపాద్యాయ జయంతి వేడుకలు

*మర్రిగూడ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రధాత పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం భారతీయ జనతాపార్టీ మర్రిగూడ మండలశాఖ అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్,గ్యార యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి రాకొండ ప్రదీప్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు నరసింహచారి,స్వామి,బూత్ అధ్యక్షుడు రమేష్, పాల్గొన్నారు.

## మర్రిగూడలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి

*మర్రిగూడ,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి పాత భవనం,క్వార్టర్స్ శిథిలావ స్థలో ఉన్నాయని, అటిభవనా లను కూల్చివేసి ఆ స్థలంలో ప్రభుత్వ ఆఫీసులు, కళాశాల, మార్కెట్‌యార్డు,రైతు బజార్ నిర్మించాలని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ మర్రిగూడ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఈ ప్రాంతంలో 300పడకల ఆసుపత్రి,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సెంట్రల్ లైటింగ్,ఫోర్‌లైన్‌రోడ్డు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని,ఫ్లోరిన్ ఎక్కువగా ఉన్న ప్రాంతం కాబట్టి కేంద్ర వైద్యశాఖ మంత్రి నడ్డా 300పడకల ఆసుపత్రికి హామీ ఇచ్చారని,కానీ ఇంతవరకు స్పందనలేదన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి షర్ఫుద్దీన్,పగడాల లింగయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ ,సామాజిక కార్యకర్త,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కులకులపల్లి యాదయ్య,మర్రిగూడ డెవలప్‌మెంట్ కమిటి నాయకులు దేవరకొండ సత్తయ్య,సామాజిక కార్యకర్త,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ కార్యాలయానికి స్థల పరిశీలన

*కొండమల్లేపల్లి,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లిలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటుకు గురువారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆర్టీఏ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన స్థలాన్ని పరిశీలించారు.దేవరకొండ నియోజకవర్గ వాహనదారులు మిర్యాలగూడ, నల్లగొండలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నదృష్ట్యా కొండమల్లేపల్లిలో ఆర్టీఏ కార్యాలయాన్ని ప్రభుత్వం మంజూరు చేయడంతో స్థల పరిశీలన చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిటిసి డా.వాణి,డిటిఓ లావణ్య, ఎంవిఐల్ కొండయ్య,డిటి ప్రశాంత్,ఎమ్మార్ఐ ఓర్సు శ్రీనివాస్,ఆలయ ట్రస్ట్ నాయిని మాధవరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కొర్ర రాంసింగ్,ఆర్టీఏ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

*చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చండూరు పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛత హి సేవా- 2025 కార్యక్రమం గురువారం మున్సిపల్ కమీషనర్ ఎల్ మల్లేశం ఆధ్వర్యంలో నేతాజి పార్క్ నందు నిర్వహించారు. త్వరలో నేతాజి పార్కు,అంబేద్కర్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్.అరుణ కుమారి,వార్డు ఆఫీసర్లు ఎ.సాయి భరద్వాజ్, బి.సాయిరాం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి,టిఎంసి ఎన్.సరిత,మెప్మా సిబ్బంది,బిల్ కలెక్టర్లు,శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన



*చండూరు,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల అంగన్వాడీ కేంద్రాలలో గురువారం పోషణ్ మాసం కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సిడిపివో లావణ్యకుమారి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు,పోషక విలువలుగల ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రక్తహీనత ఏర్పడకుండా ఆకుకూరలు,చిరు ధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం పాల్గొన్నారు.అనంతరం ఎంపిడివో కార్యాలయంలో పోషణమాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వివికెలు,తల్లులు ,గ్రామ సభ్యులు పాల్గొన్నారు.ఆయా కార్యక్రమాల్లో సమభావన సంఘం సభ్యులు,సూపర్వైజర్ యాదమ్మ,అంగన్వాడీ టీచర్ సునీత,కేదారి,జగదీశ్వరి,విజయనిర్మల అస్మాబేగం,మునిషాలు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో కొత్త టెక్స్‌టైల్స్ ప్రారంభం



*గట్టుప్పల్,25సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పద్మావతి టెక్స్‌టైల్స్‌ను బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు,కెవిఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్నాటి విద్యాసాగర్ గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు శ్రీ పద్మావతి టెక్స్‌టైల్స్‌ప్రొప్రైటర్ మాదగాని పద్మ వెంకటేష్ గౌడ్‌లను అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం,నామాపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్,మాజీ పోరెడ్డి ముత్తారెడ్డి,కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు భీమగాని మల్లేష్‌గౌడ్,పగిళ్ల శంకర్,బిఆర్‌ఎస్ నాయకులు కర్నాటి అబ్బయ్య,మాదగాని గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షుడు సామల యాదయ్య,దోర్నాలఅమరేందర్,సందీప్, నవీన్, అజ్జు,తదితరులు పాల్గొన్నారు.

నాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రజాప్రభుత్వం.

## . ప్రజా ప్రభుత్వంలో కృష్ణమ్మ పరవళ్లు... ఆనందోత్సాహాలతో ప్రజలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25

15 ఎండ్ల నుండి ఎడారిని తలపించిన నార్కెట్పల్లి చెరువుకు నేడు జలకళ సంతరించుకుందని, మండల రైతన్నలంతా ఆనంద ఉత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్నారనిశాసనసభ్యులు వేముల వీరేశం ఆనందాన్ని వెల్లి బుచ్చారు. ప్రజల ఆనందానికి కారణమైన నార్కెట్పల్లి పెద్ద చెరువు అలుగు పోస్తున్న దృశ్యం తెలుసుకొని అక్కడికి వచ్చి చెరువు దగ్గర పరిశీలించారు .చెరువు అలుగు దూకుతుండగా బీడు భూములు సస్యశ్యామలంగా మారనున్నాయని అన్నారు. పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మకు పూజలు నిర్వహించారు. నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వం అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో సర్వాంగీణ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని మరోసారి గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, నేత గాని కృష్ణ,మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు విజయలక్ష్మి బిక్షపతి, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జాల సైదులు మంజుల, పుల్లెం అచ్చాలు,వేముల సత్తయ్య, ఇడుకుల్ల సంపత్, గడుసు శశిధర్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, నరసింహా, సమ్మద్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ ఆనందోత్సాహాలను పంచుకున్నారు.

### నిష్ఠగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25

చెడుపై మంచిని ఎల్లవేళలా గెలిపిస్తానని సందేశాన్నిచ్చే అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండల మంతటా ఘనంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నార్కెట్పల్లిలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి మూలవిరాట్ పక్కనే గల శ్రీ దుర్గా దేవి మూల విగ్రహానికి ప్రతిరోజు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక అభిషేక, పూజార్చనలు నియమ నిష్టలతో ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తాత్కాలిక మండపాలలో చేసే పూజ విధానం కన్నా,ఆలయంలో మూలవిరాట్ మూర్తికి చేసే పూజా విధానం అత్యంత భక్తి నిష్ఠలతో ఉంటుందని,ఇక్కడ అమ్మ వారి కృప మరింత ఎక్కువగా ప్రసరిస్తుందని భక్తులు మన గ్రామంలో ఉన్నటువంటి మూలవిరాట్ అమ్మవారి సన్నిధిలో జరిగే పూజలను దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

### కల్లు గీత కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

కట్టంగూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త,

కల్లుగీత సొసైటీలు టీఎఫ్టీఎ గ్రామాలకు మద్యం షాపులలో రిజర్వేషన్ కల్పించాలని, ఇచ్చిన మాట ప్రకారం 25 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కలుగత కార్మిక సంఘం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం మండల 4 వ మహాసభ కరపత్రాన్ని కట్టంగూరులో విడుదల చేసి 27 తేదీన కట్టంగూర్లోని స్థానిక సాందీపని హైస్కూల్ ఈదులూరు రోడ్డులో ఉదయం 10గంటలకు ప్రారంభమవు తుందని, మండల వ్యాప్తంగా గౌడ సభ్యులు అందరు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీతా కార్మికులకు ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. కల్లుగీత సొసైటీలకు టీఎస్టీ గ్రామాలకు మాత్రమే ఇవ్వాలన్నారు. అదేవిధంగా 25 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపుల లో రిజర్వేషన్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు. కల్లుగీత సొసైటీలకు టిఎస్టి గ్రామాలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలన్నారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, రక్షణ కవచాలను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన వృత్తిదారుల దరికి పెన్షన్ వృత్తికి ఉపయోగపడే విధంగా కల్లుగీతా కార్మికులకు ద్విచక్ర వాహనాలుఅందించాలన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య, మండల అధ్యక్షులు గుడుగుంట్ల బుచ్చిరాములు, కార్యదర్శి దండేంపల్లి శ్రీను, ఎ మాద శ్రీను, పొడిచేటి వీరయ్య గుండాల నాగేష్, కొప్పుల రాములు, కారింగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## కోటయ్యను పరిమర్శించిన రెగట్టే

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25



నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ప్రజ్ఞాపురం రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ. తండ్రి కోటయ్య అనారోగ్యంతో నల్గొండ శ్రీనివాస హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, చెరువుగట్టు మాజీ తాజా సర్పంచ్ మల్గా బాలకృష్ణ గురువారం ఆస్పత్రిలో ప్రజ్ఞాపురం కోటయ్యను పరిమర్శించి, వైద్యులతో ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకొని కోటయ్యను ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి. జిల్లా మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ సమద్ భాయ్ పరామర్శించడం జరిగింది.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనాలని ఆహ్వానం



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నార్కెట్ పల్లి పట్టణంలో 13 వ వార్డ్ లో ప్రతిష్టించిన శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి పూజ కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు, కమిటీ సభ్యులు, స్థానికులు, ప్రముఖులు. కార్యక్రమంలో నార్కెట్ పల్లి ప్రముఖులు తాజా మాజీ ఎంపీటీసీ ల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ దోసపాటి ప్రసాద్ , మాజీ ఎంపీటీసీ రాధారపు విజయలక్ష్మి బిక్షపతి , నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ , ఉత్సవ కమిటీ సభ్యులు చల్ల వాసుదేవ్, దోసపాటి రఘు , ప్రజ్ఞాపురం రాములు , వడ్డెగోని రామలింగం , ఎనుగుల వెంకట్ రెడ్డి ,కపత్రాల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి సన్నిధిలో అన్నదానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25



సకల విజయాలను చేకూర్చి కనకదుర్గ మాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని చెరువుగట్టు లో నిర్వహిస్తున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో ప్రజలకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో మండల ప్రజలంతా సుభిక్షంగా సుఖ సంతోషాలతో మెలగాలని కోరుకున్నట్లు తెలిపారు.అన్నదానం కార్యక్రమంలో కమ్మంపాటి వెంకటయ్య, రేగట్టే నవీన్, మారుపాకల ప్రభాకర్ రెడ్డి, వారాల రమేష్, మేకల కరుణాకర్ రెడ్డి, గాదరి రాంబాబు, మల్ల శంకర్, వంపు శివ, కట్ట బిక్షం, మరియు భవాని మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

### దసరా విజయదశమి గ్రౌండ్ పనులు వేగవంతం..

...!!ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 25

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి తూర్పు ఈశాన్యం శ్రీనివాస ఫంక్షన్ హాల్ రూట్ లో అక్టోబర్ రెండవ తారీకు గురువారము జరుపుకోబోవు దసరా విజయదశమి పర్వదినం సందర్భంగా గ్రౌండ్ మొత్తం శుభ్రం చేయిస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్,గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్,ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పన్నాల పావని శ్రీనివాస్.15వ వార్డ్ కౌన్సిలర్ యాసారపులక్ష్మి వెంకన్న, పాల్గొన్నారు.




### పండిట్ దీన్ దాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలు..

ప్రభాత వార్త కేతేపల్లి సెప్టెంబర్ 25



కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను కేతేపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు వారి చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి సమర్పించడం జరిగినది. కేతేపల్లి బిజెపి నాయకులందరూ పుష్పాంజలి సమర్పించారు.తదనంతరం మొక్కలు నాటి హరితహారం కార్యక్రమం స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకురాలు అయిత గోని అనిత, మాజీ మండల అధ్యక్షులు చెరుకు రోశయ్య, మండల ఉపాధ్యక్షులు వీరబోయిన పాల నాగయ్య, మండల ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి ,మండల ప్రధాన కార్యదర్శి ఇరగ దిండ్ల పద్మ, మండల కోశాధికారి తొవిటి అఖిల్, చెరుకుపల్లి బూత్ ప్రధాన కార్యదర్శి పోకల రమేష్, రఘు, లింగాల లక్ష్మయ్య, తదితర బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

### కాత్యాయని దేవిగా కనకదుర్గ అమ్మవారి దర్శనం

## 108 చీరలతో ప్రత్యేక అలంకరణ

చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవా



స్థానిక శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 4వ రోజు దుర్గమ్మ వారు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కాత్యాయనీ మాత అలంకారాన్ని దర్శించుకునేవారికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. 108 చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీనివాసాచారికి డాక్టరేట్

...!!ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 25

స్థానిక ప్రభుత్వ డిగ్ కళాశాల నకిరేకల్ లో ఆంగ్ల శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మల్లోజు శ్రీనివాసాచారికి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖాధిపతి ప్రొఫెసర్ బి.విజయ పర్యవేక్షణలో అరుంధతీరాయ్ అమితవ్ ఘోష్ ల ఉద్యమశీల రచనలు ఒక అధ్యయనం అనేఅంశం మీద సమర్పించిన పిహెచ్.డి పరిశోధనా గ్రంథానికి శ్రీనివాసాచారి డాక్టరేట్ పొందారు.వీరి స్వగ్రామం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దాచారం గ్రామం. ఉన్నత విద్యపట్ల మక్కువతో ఆంగ్లంలో ఎం.ఏ పూర్తిచేసిన శ్రీనివాసాచారి గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేరెంట్స్ కమిటీ పక్షాన అధ్యాపకుడుగా విశేషమైన సేవలు అందిస్తున్నారు. పేద కుటుంబం నుంచి మారుమూల ప్రాంతంనుంచి వచ్చిన శ్రీనివాసాచారి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని పట్టుదలతో అత్యున్నతమైన పిహెచ్.డి డిగ్రీ సాధించడం అభినందనీయమని, శ్రీనివాసాచారి అధ్యయన పటిమ నేటి యువతకూ విద్యార్థులకూస్ఫూర్తిదాయకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం శ్రీనివాచారికి ఈ రోజు డాక్టరేట్ ప్రకటన పత్రాన్ని అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య విలేకరులతో మాట్లారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల అభివృద్ధి కమిటీ,పేరెంట్స్ కమిటీ, నకిరేకల్ పట్టణ ప్రముఖులు విద్యావంతులు శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం లిఖిత పూర్వక సందేశం ద్వారా శ్రీనివాసాచారిని ప్రత్యేకంగా అభినందించారు .

# అక్టోబర్ 9న నల్గొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

### ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 25 : నల్గొండ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 9 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు నల్లగొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం కమిటీ, ఇనాంధార్ ముతవల్లి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ముస్లిం మత పెద్దలు మూతవల్లీలు ఇనాంధార్లతో కలిసి సంబంధిత పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గాకు గణనీయమైన చరిత్ర కలిగి ఉందని, ప్రతి సంవత్సరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని తెలిపారు. అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశించారని అన్నారు. ప్రతిసారి లాగానే ఈసారి దాదాపు నెల రోజుల పాటు ముతవల్లీలు - ఇనాంధార్లు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగలా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కమిటీ, ఇనాంధార్ మూతవల్లిలు దర్గా ప్రాంగణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై నివేదికను మున్సిపల్ డిఈ అశోక్ కు అందజేశారు. అక్టోబర్ 9న స్థానిక మదీనా మసీదు నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా గంధం ఊరేగింపు, 10న దీపాలంకరణ, 11న ప్రముఖ ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డిఈ అశోక్, మాజీ కౌన్సిలర్లు నవీన్ గౌడ్, ఇబ్రహీం, ఇంతియాజ్, సిపిఎం నాయకులు హాశం, మసి అడ్వకేట్, ఇనాంధార్ - ముతవల్లీలు సయ్యద్ సమీయుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖాద్రి, సయ్యద్ ఉబేద్ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, అవైయిస్ ఖాద్రి, తబరేస్ ఖాద్రి, రయ్యన్ ఖాద్రి, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు హాశం, లాగూర్ అడ్వకేట్, ఇంతియాజ్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ సమద్, కమిటీ సభ్యులు జియావుద్దీన్, పాషా, ఇర్ఫాన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



*చింతపల్లి సెప్టెంబర్ 25(ప్రభాత వార్త):* మండల పరిసర గ్రామాల్లో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ సూచించారు. గురువారం మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో రైతులు సాగు చేసిన పంట పొలాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని రైతుల పంటల వివరాలు పంట నమోదు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతాంగం సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వారి పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు ప్రక్రియ డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా,నార్మల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు. పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు రైతులు త్వరితగతిన పూర్తి చేయించుకోవాలని పేర్కొన్నారు.పంట నమోదు చేయించుకొని రైతుల పత్తి,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మడం కుదరదు కాబట్టి రైతులు ఖచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మధు, శ్రీలత, రైతులు పాల్గొన్నారు

# పారదర్శకంగా వైన్ షాపుల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు



*నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 25 :* 202527 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నల్గొండ జిల్లాలోని (154 ) వైన్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు నిర్వహించారు. వీటికి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మొత్తం 154 షాపుల కు గాను గౌడ వర్గానికి 34,ఎస్ సి లకు 14,ఎస్ టి లకు 4 షాపులను లాటరీ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.తక్కినవి ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీ లో కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సంతోష్, బి సి సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ , గిరిజన సంక్షేమ అధికారి ఛత్రు నాయక్, తదితరులు ఈ లాటరీ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయ స్ఫూర్తితో పని చేయాలి



*నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 25 :* పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన దీన్ దయాల్ జయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఏకాత్మత మానవతావాద సిద్ధాంతకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా చిట్టచివరి వ్యక్తికి అందించాలని నినాదాన్ని బలపరిచిన మహోన్నతమైన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ అన్నారు. వారి కలలను నేడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ వారి అడుగు జాడలో నడుస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నేరుగా లబ్ధిదారునికి అందించే విధంగా నరేంద్ర మోది ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వికసిత భారత్ దేశ లక్ష్యంగా దేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువులను వాడుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓరుగంటి వంశీ, స్థానిక కౌన్సిలర్ కంకణాల నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్, ఏరుకొండ హరి, దాసరి కృష్ణ, సోమగోని దినేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

...చింతపల్లి సెప్టెంబర్ 25 ప్రభాత వార్త: మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలోగురువారం పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఆశయాల స్ఫూర్తి తో స్వచ్ఛభారత్ కార్యక్రమం అలాగే స్థానిక హనుమాన్ దేవాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకత్మత మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయల్ ఉపాధ్యాయ అని కొనియాడారు.సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని . సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతా మూర్తి దీన్ దయల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుక్కుడపు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్,మండల ఉపాధ్యక్షులు కొడిదల శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్యం భాయ్ లో దుర్గామాత ఊరేగింపు



*.నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 25 :* నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్ మన్యం భాయ్ లో గురువారం మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి విశేష అభిషేకము, మంగళ గౌరీ పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా, ఆనందోత్సవాలతో నిర్వహించారు. దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగింపుగా శోభాయాత్ర ప్రత్యేక వాహనంలో చేపట్టారు. కమిటీ సభ్యులు, అన్నదాన వితరణ ను స్కంద హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ సోంబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. అమ్మవారి మణిమాలను భవాని మాత మాలధార భక్తుడు పెండ్యాల శ్రీనివాస్ స్వీకరించారు.గురు స్వాములు ,కమిటీ సభ్యులు సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్, అజయ్, దుర్గామాత భక్తులు, మన్యం భాయ్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీ వీ మాల్ లో పెద్దవూర కస్తూరిబా గాంధీ బాలికల ఇంటర్న్‌షిప్

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 ప్రభాతవార్త* దసరా సెలవుల్లో భాగంగా పెద్దవూర కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు పట్టణం లోని జీ వీ మాల్ లో ఇంటర్న్‌షిప్ చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి జ్యోత్స్న గురువారం తెలిపారు. వృత్తి విద్యా లెవెల్ 4 విద్యార్థులకు కోర్సు లో భాగంగా ఇంటరాక్టివ్, కస్టమైజింగ్, క్లోత్ ఎనాలిసిస్, ప్యాకింగ్, కాస్ట్, డిబేట్, బిల్లింగ్ అంశాలలో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కమ్యూనికేషన్ అండ్ మార్కెటింగ్ స్కిల్స్ తో పాటు నాణ్యత ను గుర్తించేదుకు ఇంటర్న్‌షిప్ ఉపకరిస్తుందని, తద్వారా భవిష్యత్ లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అంది పుచ్చు కోవచ్చు అన్నారు. వృత్తి విద్యా శిక్షకురాలు కే. రజిత విద్యార్థుల సంరక్షణ బాధ్యత లు చేపట్టగా జీవీ మాల్ సిబ్బంది హరికృష్ణ, సంపత్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్, కలెక్టర్ ఇలా త్రిపాఠి నాయక్,వివిధ పార్టీల నేతలు

*నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 25 :* నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గురువారం రాత్రి రెడ్డి జాగృతి ఆధ్వర్యంలోని నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ ఆటపాట ఆడారు. దీంతో ఎన్జీ కళాశాల ప్రాంగణమంతా మహిళలతో నిండిపోయింది. పూలతో పులకరించిపోయింది. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. వీటిని తిలకించడానికి పట్టణ ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇక కళాకారుల తమ ఆటపాటలతో ఉర్రూతలూగించారు . చిన్నపిల్లల నుంచి పెద్ద వారు సైతం బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా బతుకమ్మ సంబరాలలో పాల్గొని బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఈసంబరాలలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, మహిళా నేతలు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించి ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,రెడ్డి జాగృతి సహ వ్యవస్థాపకులు కొట్టం మధుసూదన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జ జగన్మోహన్ రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షులు అలుగుబెల్లి రామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గాదె సైదిరెడ్డి, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, మండడి సంధ్యారెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, మైల మురళీధర్ రెడ్డి, రామిడి శ్రావణి రెడ్డి, బొబ్బలి గణేష్ రెడ్డి, కోమటిరెడ్డి అరుణ రెడ్డి, గుండ్రెడ్డి వెంకటెడ్డి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, బీరం స్వాతి రెడ్డి, జినుగు జ్యోతి రెడ్డి, కేతిరెడ్డి కవిత రెడ్డి, నామి రెడ్డి వెంకట్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నందికొండ గీతారెడ్డి, నాగమణి రెడ్డి, సూరెడ్డి సరస్వతి రెడ్డి, దుబ్బరూప, బతుకమ్మ సంబరాల రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## షోకాజ్ నోటీసులు అందజేయడం సిగ్గు చేటు



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):** పాడి రైతులకు బిల్లు చెల్లించవాలని అడిగినందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి షోకాజ్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని డిఎల్ డిప మాజీ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కూరెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మదర్ డైరీ విషయంలో పార్టీ తీసుకున్న నిర్ణయం అనాలోచితం, గత సంవత్సరం మదర్ డైరీ ఎన్నికల్లో డైరీ పైన అవగాహన లేని వ్యక్తి పరిపాలన అనుభవం లేని వ్యక్తి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్నిహితుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డిని చైర్మన్ గా నియమించడం ద్వారా ఒక సంవత్సర కాలంలోనే 11 కోట్ల నష్టం రావడం వేరసి 70 కోట్ల రూపాయలు మదర్ డైరీ నీ నష్టాల్లోకి నెట్టడం జరిగిందన్నారు. గత సంవత్సరం ఎన్నికలలో పాడి రైతులకు ఇచ్చిన హామీలను ఒకటి కూడా నిలబెట్టుకోలేదని, పాడి రైతులకు గత మూడు మాసాల నుండి పాల బిల్లు చెల్లించకపోవడం జరిగిందన్నారు. తిరిగి ఈ సంవత్సరం జరిగే ఎన్నికల్లో రైతులకు జవాబు చెప్పలేమన్న భయంతో కాంగ్రెస్ పార్టీకి బద్ద శత్రువులైన బిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుని సొసైటీ చైర్మన్ లకు జవాబు చెప్పవలసిన అవసరం లేకుండా ఏకగ్రీవం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మీరు సంప్రదింపులు జరిపినది నిజం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ద్వారా మీకు బంధువైన రచ్చ లక్ష్మీ నరసింహా రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ప్యానల్ లోకి తీసుకోవడానికి వీలుగా ప్రయత్నం చేసింది మీరు కాదా అని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పొత్తుల విషయంలో రాష్ట్ర పార్టీతో అనుమతి తీసుకుని నిర్ణయం తీసుకున్నారా అని అన్నారు. ఈనెల 27వ తేదీన జరగబోయే ఎన్నికలలో ముగ్గురు అభ్యర్థులలో ఇద్దరు అభ్యర్థులు బిఆర్ఎస్ వారిని నిర్ణయించడం ఎంతవరకు సమంజసం అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే పద్ధతిని అనుసరించి క్రిందిస్థాయి కార్యకర్తల మనోభావం దెబ్బతినే విధంగా మీ నాయకత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో నేను నా భార్య అయినా మోతే పూలమ్మ ద్వారా నామినేషన్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి చెప్పి వేయడం జరిగిందన్నారు. మా యొక్క నామినేషన్ ను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చివరి రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు ఫోను ద్వారా ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వం చొరవ తీసుకొని తప్పుడు నిర్ణయాలు తీసుకున్న జిల్లా అధ్యక్షులపై చర్య తీసుకోవాలని, నా యొక్క వివరణ మీకు సరిపోనట్లయితే నన్ను ఆరు సంవత్సరాలు పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాదు జీవితకాలం సస్పెండ్ చేసిన నాకు ఎలాంటి అభ్యంతరం ఉండబోదు అని తెలియజేశారు. వారి వెంట మదర్ డైరీ మాజీ డైరెక్టర్ మోతే పూలమ్మ తదితరులు ఉన్నారు.

## పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

**మోత్కూర్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ109వ జయంతి సందర్భంగా శుక్రవారం బిజెపి మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ శ్రీ పండిట్ దీన్ దయాల ఉపాధ్యాయ గొప్ప దార్శనికుడు వెనుకబడిన వర్గాల కోసం తన జీవితమంతా ధారబోసిన మహనీయుడని వారి ఆశయ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. అనంతరం 19వ బూత్ బుజులాపురంలో నరసింహస్వామి దేవాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల ప్రోగ్రాం కన్వీనర తీగల శ్రీధర్ గౌడ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి



అన్నపు సత్యనారాయణ కందుకూరి ప్రకాష్ ముత్తినేని తిరుమలేష్ బద్దం మహేందర్ రెడ్డి చేకూరి మల్లేష్ సజ్జన మనోహర్ పట్టణ కోశాధికారి మధు సోమేశ్వరి మహిళా మోర్చ అధ్యక్షురాలు వనం రేణుక తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 27న కలెక్టరేట్ ముందు ధర్నా

## భూనిర్వాసితులంతా స్వచ్ఛందంగా ధర్నాలో పాల్గొనాలి

### ఎండి జహంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**

: ట్రిబుల్ ఆర్ భూసేకరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపురం, మండలాల్లో వేల ఎకరాల రైతుల పట్టా భూములు ట్రిబుల్ ఆర్ భూ సేకరణలో కోల్పోతున్నారని, ప్రధానంగా చిన్న సన్నకారు రైతులే నిర్వాసితులవుతున్న కారణంగా భూములు కోల్పోతున్న రైతులతో ఈ నెల 27న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ తెలిపారు. గురువారం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన అలైన్మెంట్ కాకుండా దాన్ని 28 కిలోమీటర్లు కుదించడం వల్ల పట్టణ, మండల కేంద్రాలకు చేరువలో రైతులు సేద్యం చేస్తున్న సారవంతమైన భూములు అత్యధికంగా కోల్పోతున్నారని, సేద్యయోగ్యం కానీ భూములను తీసుకోవాలని చట్టం చెబుతున్నప్పటికీ కొందరు పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు సంపన్న వర్గాలను కాపాడేందుకు అలైన్మెంట్ ను మార్చి




నిరుపేద రైతాంగానికి ఎక్కువ నష్టం కలిగించాలని చూస్తున్నారని అన్నారు. గత టీఆర్ఎస్ హయాంలో జరిగిన అలైన్మెంట్ను గత ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల సందర్భంలో అధికారంలోకి రాగానే అలైన్మెంట్ మార్చుతామని హామీ ఇచ్చి ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో రైతులకు తగిన న్యాయం చేయాలని నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం ఉన్నత స్థాయిలో రైతులతో సమీక్షి ంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నాలో భూ నిర్వాసితులంతా స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా ట్రిబుల్ ఆర్ సమస్య ఉన్న ఎనిమిది జిల్లాల్లో కూడా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పండు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



**రామన్నపేట, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**

మండలంలోని పల్లివాడ గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ మాజీ ఉప సర్పంచ్ కల్లూరి నగేష్, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ దంపతులు గురువారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం గ్రామంలో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టని లేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు మంద నరసయ్య భాషా బోయిన మత్స్యగిరి, దండిగా సైదులు, బట్టు ఇస్తారమ్మ, పావురాల అలివేలు, మోత్కూరు పూలమ, బట్టు మీనయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి, మాజీ కార్యదర్శి జనపాల లక్ష్మణ్, బైకాని నరసింహ, జనపాల రమేష్, బైకాని స్వామి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

### దసరా కానుకగా మహిళలందరికీ



## చీరల పంపిణీ చేయాలి

**రామన్నపేట, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకైనా చీరల పంపిణీని మహిళా సంఘాల సభ్యులకే కాకుండా, రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు ఈ పథకం అందే విధంగా చూడాలని ఎన్. ఎఫ్. ఐ. డబ్ల్యు మహిళా సంఘం మండల కమిటీ సభ్యురాలు ఊట్కూరు శోభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సంఘం మండల సమావేశంలో మాట్లాడుతూ దసరా పండుగ ప్రతి ఒక్క మహిళ ఆనందంగా గడుపుకునేలా చూడాలని, మహిళలందరికీ చీరలను అందించాలన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు అల్లపు దుర్గమ్మ, జంగమ్మ, లక్ష్మమ్మ, మంగమ్మ, పవిత్ర ,మోనిక, సునీత, కందుల లీలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

### శరన్నవరాత్రుల్లో బాగంగా

## కాత్యాయనిదేవి

**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త):**

శరన్నవరాత్రుల్లో ముచ్చటగా నాలుగవ రోజు గురువారం కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో కొలువు తీరిన దుర్గమ్మ కాత్యాయనిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయంలో నాలుగవరోజు అమ్మవారిని ఆలయం ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతులు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎద్దు మచ్చగిరి, కోల లక్ష్మయ్య, సోనిపురం పుల్లారెడ్డి, కనకదుర్గ యువజన మండలి సభ్యులు సూర్య మహేశ్ లోడి ప్రదీప్, మహేశ్, బండారి సాయి, కృష్ణ, గట్టు విశాల్, లోడి మణికంఠ, ఎల్మినేటి మత్స్యగిరి, పాశం మణికంఠ, శిగ సాయిరాం, నాతి పవన్, కోరె దుర్గా ప్రసాద్, సాయి కుమార్, సాయి చరణ్, లోడి వినోద్, ధనాజ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం

### పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాత వార్త):**

మున్సిపల్ కేంద్రంలోని కొంగరి భాస్కర్ ఆడిటోరియంలో పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ఆధ్వర్యంలో 51 సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ.. బ్యాంకు ప్రగతి పథంలో దూసుకెళ్తుందని, ప్రస్తుతం 15 శాఖలతో ఉన్న బ్యాంకు అతి త్వరలో 22 శాఖలలో విస్తరిస్తుందని తెలియజేశారు, మరియు జాతీయస్థాయిలో అవార్డులను గెలుచుకోవడం బ్యాంక్ అభివృద్ధికి నిదర్శమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీఈఓ సీత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బడుగు దానయ్య, మాజీ చైర్మన్ కర్నాటి పాండు, కస్తూరి సుదర్శన్, సిద్దగోని రంగయ్య గౌడ్, బోగ సిద్దిరాములు, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ గౌడ్, కొల్లి రామగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త)

గ్రామ పంచాయతీ కార్మికుల కు గత మూడు నెలలుగా జీతాలు అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన,కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన బెనిఫిట్స్,అందడం లేదని,కేంద్రం ప్రభుత్వం కార్మికులు హక్కులను కాల రాస్తుందని ,పనికి తగిన వేతన అందడం లేదని,కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ,నల్ల చట్టాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మండల పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన



సమావేశం లో మాట్లాడారు.ఈ సమావేశం లో, జి పి వర్కర్స్ మండల అధ్యక్షులు కొండేటి నర్సింహ, ఆశాలు, జీపీ కార్మికులు, అంగన్వాడీ ఆయాలు మొదలగువారు పాల్గొన్నారు.

మిర్యాలగూడ



వార్త

# దీన దయాల్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

దేశ సమగ్ర తే ప్రతి పౌరుడి లక్ష్యం కావాలన్న జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ స్ఫూర్తి ని భవిష్యత్ తరాలకి అందించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి కోరారు. గురువారం దీన దయాల్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతి పురం గ్రామంలో ప్రధాని మోదీ తల్లి పేరు మీద మొక్కలు నాటి సమీపంలోని దేవాలయాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పులి విద్యాసాగర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు యాదమ్మ, భాగ్యలక్ష్మి ప్రసాద్, పల్లా శ్రీను, కవిత, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంతటి వెంకన్న, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పండిత్ దీన్ దయాల్ జన్మదిన సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ టూ టౌన్ అధ్యక్షులు బంటు గిరి.



పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్ నాయకులు అశోక్ రెడ్డి వెంకటరమణ రాజిరెడ్డి వేణు రవికుమార్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

బీజేపీ అధ్యక్షులు జాన్ రెడ్డి

మాడుగులపల్లి, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త)



భారతీయ జన సంగ్ వ్యవస్థాపకులు,మానవతా వాది,ఉపాధ్యాయుడు, సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడిన భారతీయ జనతా పార్టీ మండల నాయకులు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నర్సింహ, జిల్లా బీజేపీ యువ మోర్చా నాయకులు కడియం సైదులు,మండల నాయకులు దశరథ, నాగరాజు, గురుస్వామి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గంగ రాజు మొదలగువారున్నారు.

## ఈ నెల 30లోగా నూతన ప్రత్యేక కేటగిరి సంఘాలను ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ. (ప్రభాతవార్త):



ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన మహిళలతో పాటు, వృద్ధులను కిశోర బాలికలను గుర్తించి వారితో నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసే లక్ష్యాన్ని ఈనెల 30 లోగా నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేక గ్రూపుల ను ఏర్పాటు చేయడంతో పాటు జాబ్ కార్డ్ కలిగి అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించడంతోపాటు వన నర్సరీ లో పెంచిన మొక్కలతో గుర్తించిన ప్రదేశాలలో మొక్కలు నాటాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా క్రాంతి పథం, రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్) సిబ్బంది, గ్రామ సంఘం బాధ్యులతోపాటు వివో ఏ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీ నిధి రుణాల రికవరీలో పాటు బ్యాంకు రుణాల రికవరీ నూరు శాతం లక్ష్యాలను అధిగమించాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు అర్హులైన మహిళలు సూక్ష్మ రు ణ సంస్థలను ఆశ్రయించకుండా బ్యాంకు లింకేజీ స్త్రీ నిధిరుణాలను అందించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. అంతకుముందు గ్రామంలో వన నర్సరీనిసందర్శించి మొక్కల ప్రగతి ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సోమయ్య, ఏపీఎంలు గుంటి దిలీప్ కుమార్, నిజాముద్దీన్, ఏపీవో సూర నాయక్, ఈసీ కళావతి. మండల సమాఖ్య అధ్యక్షులు నవ్య జ్యోతి, పంచాయతి కార్యదర్శి పాక రాజశేఖర్ యాదవ్, సీసీలు రాజేష్, శంకర్, దేవ్ సింగ్, రవి, నాగయ్య, ఈ సి, టి ఏ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహారశుభ్రత పాటించాలి జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె శివాజీ



మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

రోడ్ల వెంట ఆహారపదార్థాలు తయారు చేసి అమ్ముకునే వీధి విక్రయదారులు ఆహార పదార్థాల తయారీలో శుచి శుభ్రతలతో పాటు నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలని జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె శివాజీ సూచించారు. గురువారం పట్టణ పరిధిలో ని వీధి విక్రయ దారుల సమావేశం ఏర్పాటు చేసి ఆహార శుభ్రత కు పాటించాల్సిన పద్ధతుల పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం స్వ నిధి ఇప్పుడు లోక కళ్యాణ మేళలో భాగంగా ఆహార ఉత్పత్తులు చేస్తున్న చిరు వ్యాపారులకు కూడా వర్తింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆహార శుభ్రత, ప్రమాణాల సంస్థ(సీఎస్ఐ) నిబంధనల మేరకు అవగాహన పెంచుకోవాలని కోరారు. నిబంధనల మేరకు తమ వ్యాపారం సాగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ లచ్చిరాం, మెప్మా టిఎంసి బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మామిడాల శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు పారదర్శకమైన సేవలు అందించాలి

: ఎమ్మెల్సీ శంకర్ నాయక్.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):

మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి స్థలం కలను సాకారం చేసేందుకు స్థిరాస్తి వ్యాపార మధ్యవర్తులు వినియోగదారులకు నమ్మకమైన పారదర్శకమైన సేవలు అందించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ డివిజన్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరాస్తి వ్యాపారులకు వినియోగదారులకు మధ్యవర్తులుగా వ్యవహరించి పూర్తి పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు నిర్వహించడంలో సహకరిస్తే మధ్యవర్తుల అసోసియేషన్ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్వయం ఉపాధికి దోహదపడే స్థిరాస్తి మధ్యవర్తులు నిజాయితీగా వ్యవహరించి వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి స్థలం పై పూర్తి నమ్మకం కలిగిన తర్వాతనే చూస్తేనే సమాజంలో మన విలువలు పెరుగుతాయన్నారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య మాట్లాడుతూ సంకల్పంతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.నూతన కార్యాలయం ఏర్పాటు పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి చిరంజీవి, పసుపులేటి శ్రీనివాస్, అంజిబాబు, దేశి రామ్ నాయక్, విజయ్ కుమార్, కోటేశ్వరరావు, శ్రీనివాస్, మాధవరెడ్డి,వెంకటేశ్వర్లు, శ్రీను, పార్థసారధి తదితరులు న్నారు.



## సురేంద్రపురిలో విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ

కుందా ప్రతిభ,ప్రతాప్

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):

భువనగిరి మండలం వాడాయి గూడెం లోని సురేంద్రపురిలో కుంద సురేంద్ర వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆలయ మేనేజింగ్ డైరెక్టర్ కుంద ప్రతిభ, కుందా ప్రతాప్,కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 6 వందల మంది ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ చేయనున్నట్లు మేనేజర్ తమ్మి రమేష్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# నేరేడుచర్ల లో అభివృద్ధి పనులకు 15 కోట్ల రూపాయలు మంజూరు

## నేరేడుచర్లకు మహర్దశ

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నిధుల నుండి 15 కోట్ల రూపాయలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితోమంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి తెలిపారు,1.38 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నుండి రామపురం నొప్పి చింతల బజార్ మీదుగా సవరాల బజార్ నుండి దూపాడు ఆర్ అండ్ బి రహదారి వరకు వాటర్ డ్రైనేజీ, 1.19 కోట్ల రూపాయలతో పాత నేరేడుచర్ల నుండి రామాపురం వరకు, రామాపురం వెంచర్ వరకు వాటర్ డ్రైనేజీ, బట్టవానికుంట నుండి వ్యవసాయ పొలాల వరకు సి సి రోడ్డు నిర్మాణం, 49 లక్షలతో జాతీయ రహదారి నుండి మున్సిపల్ కార్యాలయం రోడ్డు నుండి 50 అడుగుల రోడ్డు మసీదు వరకు, 50 అడుగుల రోడ్డు నుండి ఎస్ టి హాస్టల్ వరకు వాటర్ డ్రైనేజీ, 51 లక్షలతో రామాలయం నుండి ప్రగతి విద్యాలయం నుండి శ్రీవాణి స్కూల్ వరకు డ్రైనేజీ నిర్మాణం, 1.09 కోట్ల రూపాయలతో జాన్ పహాడ్ రోడ్డు నుండి ఎస్ కె ఎస్ ఫంక్షన్ హాల్ వరకు, రాఘవేంద్ర రైస్ మిల్ నుండి నర్సయ్య గూడెం కొత్త కాలనీ వరకు, అంతని కృష్ణ ఇల్లు నుండి జాన్ పాడు రోడ్డు వరకు డ్రైనేజీ నిర్మాణం, 50 లక్షలతో ప్రధాన కూడలి అభివృద్ధి,58 లతో ఎన్టీఆర్ నగర్ లో డ్రైనేజి నిర్మాణం, 38 లక్షలతో పాత నేరేడుచర్ల నుండి రామపురం వరకు డ్రైనేజీ నిర్మాణం, బట్టవాని కుంట లో సిసి రోడ్ నిర్మాణం,2 .68 కోట్ల రూపాయలతో టౌన్ హాల్ నుండి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకు, 50 అడుగుల రోడ్డు నుండి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, 3.19 కోట్ల రూపాయలతో జన్ పాడు రోడ్డు నుండి వెంకట రామ థియేటర్ వరకు, జాతీయ రహదారి నుండిజాన్ పహాడ్ మీదుగా పినాకిల్ స్కూల్ వరకు, జాతీయ రహదారి నుండి ఓల్డ్ అభ్యాస స్కూల్ వరకు, రామాలయం నుండి వెంకట్రామా థియేటర్ మీదుగా కోలా విశ్వనాథం షాపు వరకు, నేషనల్ హైవే నుండి లైన్మెన్ శ్రీరాములు రెడ్డి వరకు, జాన్ పహాడ్ రోడ్డు నుండి ఎస్ కె యస్ ఫంక్షన్ హాల్ మీదుగా పూల తోట వరకు, భాష ఇంటి బజార్, పూల బజారు, చర్చి నుండి మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, రామాపురం మెయిన్ రోడ్డు నుండి చర్చి వరకు, సీసీ రోడ్డు నిర్మాణం, 2.47 కోట్ల రూపాయలతో రామాపురం రోడ్డు నుండి చింతమల్ల దుకాణాల వరకు, ఎన్టీఆర్ నగర్ వాటర్ ట్యాంక్ నుండి చాగంటి వరకు, భద్ర ఇంటి నుండి దొండపాటి నరేందర్ రెడ్డి ఇంటి వరకు, కొనతం రామ్ రెడ్డి ఇంటి నుండి సాయి బజార్, దుపాడు రోడ్డు నుండి శివాజీ నగర్ స్మశాన వాటి వరకు , శ్రీవాణి స్కూల్ నుండి శివాలయం వెనక భాగము వరకు, విద్యానగర్ ప్రైమరీ స్కూల్ నుండి దూపాడు ఆర్ అండ్ బి రోడ్డు వరకు, శివాలయం రోడ్డు నుండి రాజీవ్ నగర్ శీను ఇంటి వరకు, శివాలయం రోడ్డు నుండి రాజీవ్ నగర్ వరకు, జాతీయ రహదారి బొడయ్య గూడెం వరకు సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు అయినట్లువెల్లడించారు




## ఏకాగ్రత ప్రశాంతతకు చిహ్నమైన శ్రీకాత్యాయని అలంకరణ




నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయం, శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 4 వ రోజు గురువారం అమ్మవారిని శ్రీ కాత్యాయని దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, జీవితంలో ఉన్నత శిఖరాలు ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ఏకాగ్రత ప్రశాంతత ముఖ్యమైనదిగా భావించి ఇవి ప్రసాదించే శ్రీ కాత్యాయని దేవిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని పూజలు చేశారు, భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీలు పర్యవేక్షి ంచి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు, ఆయా పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మెన్ లు కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన్న వెంకటరెడ్డి, కోశాధికారి నాగన్న శ్రీధర్, కొనతం రాంరెడ్డి, కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, ఆరె కృష్ణారెడ్డి,కొణతం మాధవరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, వెంపటి వెంకన్న, అనంతల సత్యనారాయణ, కట్ట వెంకటరెడ్డి, సైదిరెడ్డి, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సంప్రదాయ సిద్ధంగా బతుకమ్మ సంబరాలు

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్లలోనిస్పందన జూనియర్ కళాశాల న్యూ అరబిందో డిగ్రీ కళాశాల లో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినబతుకమ్మ పండుగ వేడుకలను సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు అందమైన బతుకమ్మలను పేర్చి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి, అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు నాగప్రసాద్, లింగారెడ్డి , శ్రీనివాస చారి, ప్రభాకర్ ,నగేష్ ,సతీష్ శ్రీధర్ , రేణుక , సైదిరెడ్డి, కళాశాల సిబ్బంది సుజాత భవానిలు పాల్గొన్నారు

## మాదిగ చేతివృత్తుల వారికి రూ 6 వేల పింఛన్ ఇవ్వాలి



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త:

చెప్పులు కుట్టే మాదిగ కుల వృత్తుల వారికి రూ 6 వేల పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ దక్షి ణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతా బాబు మాదిగ అన్నారు. గురువారం తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ గారి ఆదేశాల మేరకు హుజూర్ నగర్ పట్టణంలో కౌండిన్య ఫంక్షన్ హాల్ లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్ల చెరువు ముక్కంటి మాదిగ అధ్యక్షతన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జాంబవ దేశం ఏర్పడిన నుండి భారత దేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగలు ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని తెలిపారు. మాదిగలు గ్రామాల లో డప్పు కొడుతూ చెప్పులు కుడుతూ జీవన ఉపాధి ఏర్పాటు చేసుకొని కులవృత్తులను నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఇంకా పేదరికం తోనే బాధపడు తున్నారని అన్నారు. స్వతంత్ర దేశంలో ప్రభుత్వాలు ఎన్నో మారిన మాదిగలకు న్యాయం జరగలేదని మాదిగలకు డప్పు, చెప్పు జీనోపాధిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యం లో ఐదు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం పోరాటాలు చేశామన్నా రు. అన్ని కులవృత్తులకు పెన్షన్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వాలు మాదిగలకు కూడా పెన్షన్ మం జూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి లకు మనవి చేస్తున్నామన్నారు.అలాగే చేవె ళ్ల డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా మాదిగవర్గాలకు రూ 12 లక్షల రూపాయల రుణం పథకం వెంట నే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యద ర్శి బాణాల అబ్రహం మాదిగ, పట్ట ణ అధ్యక్షులు రాము మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కస్తాల సైదు లు మాదిగ, జిల్లా కార్యదర్శి బి. స్వామి మాదిగ, కస్తాల సైదులు మేళ్లచెరువు వెంకన్న, ఎం శీను, మెరుగు వెంకన్న కస్తాల రాఘవు లు, మీసాల వెంకన్న చిత్రాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ తో పా టు మాదిగ సోదరులు పాల్గొ న్నారు

## శ్రీనివాస్ కు ఆర్థిక సహాయం

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం జానల్ దిన్న గ్రామపంచాయతీ పరిధిలో కార్పెంటర్ పనిచేసుకొనే కేశవరపు శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం ప్రమాదంలో కుడి కాలుని కోల్పోగా హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ పరామర్శించి పదివేల రూపాయలు , రానున్న దసరా పండగ సందర్భంగా తన కూతురికి కొత్త బట్టలు స్వీట్స్ అందజేశారు, ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సారెడ్డి సుబ్బారెడ్డి, ఒగ్గు రవి పాల్గొన్నారు

## జానల్ దిన్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం జానాల్ దిన్న గ్రామంలో20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, ఏపీఓ శేఖర్,గ్రామ కార్యదర్శి రమావత్ వరియా, అయ్యగారు, కుసుమ సోమిరెడ్డి,రామకృష్ణారెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగార్జున,లింగమల్లు,చిన్న

## ఘనంగా వారాహి అమ్మవారి గ్రామోత్సవం

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఈనెల 27న ప్రతిష్టించనున్న వారాహి అమ్మవారి విగ్రహాన్ని గురువారం సాయంత్రం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాన్ని పూలమాలలతో అలంకరించి వీధి వీధి న భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి,కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కే సురి బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, బాల వెంకటేశ్వర్లు, పేరబోయిన వీరయ్య, మా శెట్టి మోహన్, మచ్చ శీను, అనంతరెడ్డి, జింకల భాస్కర్, కొణతం మాధవరెడ్డి, కోవి సుబ్బారావు, శంకర్ రెడ్డి,కాలం నాగయ్య, ముజ్జా కిషోర్, భరత్, శావయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి



నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవా

నేరేడుచర్ల లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారంపండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ పండిట్ జీ భారతీయ రాజకీయ నాయకుడు, సమగ్ర మానవతావాద భావజాలం యొక్క ప్రతిపాదకుడు మరియు భారతీయ జనతా పార్టీ (తీరిశి) యొక్క పూర్వగామి అయిన రాజకీయ పార్టీ భారతీయ జనసంఘ్ నాయకుడు అని, వీరి మార్గదర్శనంలో పార్టీని ముందుకు తీసుకెళ్తామని, సమ సమాజం కొరకు పోరాడుతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుర్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య, సీనియర్ నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరకు రాము, ఎంకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## నేడు మంత్రి ఉత్తమ్ నేరడుచర్లకు రాక

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 26న నేరేడుచర్లకు రానున్నట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి గురువారం తెలిపారు, స్థానిక జాన్ పహాడ్ రోడ్డులో ఏర్పాటుచేసిన వీధిలైట్లను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు, ఆయా శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## ఆటో కార్మికుల నోటీసులను ఉపసంహరించుకోవాలి: గొంగిడి సునీత

*యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 25: ప్రభాతవార్త*

రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికుల నుండి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వారు రుసుము పేరుతో, పర్మిషన్ పేరుతో డబ్బులు వసూలు చేయడం అన్యాయమని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ... బకాయిలు చెల్లించకపోతే యాదగిరి కొండమీదికి ఆటోలను అనుమతించబోమని దేవస్థానం ఇచ్చిన నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని.. బకాయిలను బేష రతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యాత్రికులను కొండపైకి చేర్చే ఆటోలకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఆటో కార్మికుల న్యాయం కోసం పార్టీ పోరాడుతుందన్నారు.తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోని బతుకమ్మను తీసివేసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును గుర్తు చేస్తూ అభయ హస్తాన్ని పెట్టడం బతుకమ్మ పండుగకు అన్యాయం చేయడమే అవుతుందని గొంగిడి సునీత అన్నారు. నాటి తమ బిఆర్ఎస్ పాలనలో బతుకమ్మను అధికార పూర్వకంగా నిర్వహించామని.. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా ప్రభుత్వ నిధులు కేటాయించి బతుకమ్మ నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామని ఆమె గుర్తు చేశారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లువేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఆడపడుచు లంతా బుద్ధి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు.బీసీ రిజర్వేషన్ల అమలుపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా వ్యవహరిస్తుందని గొంగిడి సునీత విమర్శించారు. 50!! రిజర్వేషన్ల పరిమితి ఉన్నందువల్ల పార్లమెంట్లో ప్రత్యేక చట్టం తీసుకురావలసి ఉందన్నారు. ఇప్పటి వరకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దిశగా ప్రయత్నం చేయాల్సి వుండిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ముఖ్యంగా ఆడపడుచులు సిద్ధంగా ఉన్నారనీ ఆమె అన్నారు. బతుకమ్మ పండుగలో నిమగ్నం కావలసిన ఆడపడుచులు ఈనాడు యూరియా కోసం క్యూ లైన్ లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మీడియా సమావేశంలో గొంగిడి మహేందర్ రెడ్డి, కర్రె వెంకటయ్య, తోటకూరి బీరయ్య, కసావు శ్రీనివాస్, అంకం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

*ఆలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవా*



స్వచ్ఛత హి సేవా-2025లో భాగంగా ఆలేరు పురపాలక సంఘ పరిధిలో శ్రమదానం కార్యక్రమాలు స్వచోత్సవం-ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" పేరుతో కార్యక్రమలు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, అధ్యర్యంలో 4,9వ వార్డులోని పోచమ్మగుడి ఆవరణం లో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.జగన్ మోహన్, పోరెడ్డి ప్రసాద్, బాల కుమార్, ఎలుగాల శివ కుమార్,, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఆర్ సి లు పాల్గొని శ్రమదానం చేశారు.

## పెట్రోల్, డీజిల్ పై జిఎస్టి ఎత్తివేయాలి.




*ఆలేరు సెప్టెంబర్ 25 ప్రభాతవా*

పెట్రోల్, డీజిల్ పై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కొన్ని వస్తువులపై జిఎస్టిని తగ్గించి గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీతో పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదిక పైకి రావాలి అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పున్నబోయిన రవి, బొడ్డు ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట దేవస్థానం ఇన్చార్జి ఈవోగా రవి నాయక్

*యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవా*



యాదగిరిగుట్ట దేవస్థానం ఇన్చార్జి ఈవోగా గురువారం రవి నాయక్ బాధ్యతలు స్వీకరించారు. మొదటగా ఆయన ప్రధానాలయంలోని స్వయంభుల దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు ప్రధాన ఆలయంలో అష్టోత్తర పూజలు సువర్ణ పుష్పార్చనలు నిర్వహించారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిఈఓ ఏఈఓ సూపరిండెంట్ ఇతర అధికారులు అర్చకులు పాల్గొన్నారు. ఈవో వెంకట్రావు నెలరోజులపాటు దీర్ఘకాలిక సెలవులో వెళ్ళగా రవి నాయక్ ఇన్చార్జి బాధ్యతలు ప్రభుత్వ ఆదేశాల మేరకు తీసుకున్నారు.

## యాదగిరిగుట్టలో శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు



*యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి వేలాదిమంది భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించగా, ప్రధానాలయంలో శతకటాభిషేకం నిర్వహించి పవిత్ర జలాలతో స్వామివారికి అభిషేకం చేశారు ఆలయాన్ని ముస్తాబు చేశారు.

## రఘునాథపురం లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*రాజాపేట సెప్టెంబర్ 25 ప్రభాతవా*




రాజాపేట మండలం రఘునాథపురంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. శ్రీ వినాయక ఫౌండేషన్ ఉచిత కంటి దంత వైద్య శిబిరం ను ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు పవన్ కుమార్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ నవనీత,దంత వైద్య నిపుణులు డాక్టర్ భరత్ కృష్ణ లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును రఘునాథపురం తాజా మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ ఉచిత కంటి దంత వైద్య శిబిరము వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు బల్లయాదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వినాయక ఫౌండేషన్ డాక్టర్ల బృందాన్ని అభినందించారు ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 80 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని ఎంఎస్ రెడ్డి ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ పవన్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాల్ రాజు, మాజీ అధ్యక్షులు భోగ వెంకటయ్య ప్రధాన కార్యదర్శి కటకం నాగేష్ పద్మశాలి సంఘం నాయకులు బల్ల నరహరి,బింగి రమేష్ ,రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, బింగి గణేష్,ఎలగందుల శ్రీనివాస్,బింగి శివకుమార్, బోగా పాండురంగం,బొమ్మ కృష్ణమూర్తి కుసుమ బాలకృష్ణ,బల్ల హరీష్ గోలి కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనితకు అచీవర్స్ అవార్డు

*యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రభాతవా*



అత్యంత ప్రతిష్టాత్మకమైన జీ తెలుగు న్యూస్ ఛానెల్ అచీవర్స్ అవార్డ్ !! 2025 ను బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అందుకున్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, లోక్ సభ పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్, ప్రముఖ చిత్ర నిర్మాత , డైరెక్టర్ ఎస్ హరీష్ శంకర్, సినీ నటుడు ,రచయిత తనికెళ్ళ భరణి వంటి ప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత .ఆలేరు నియోజకవర్గంలో ఆమె అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికే ప్రజల ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ...ఆలేరు నియోజవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు వెళ్తున్న తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి అవార్డులు మరింత సామాజిక బాధ్యతను పెంచుతాయన్నారు. ఇనుమడించిన ఉత్సాహంతో... ప్రజల ఆశీర్వాదంతో... సామాజిక సేవా కార్యక్రమాలకు పునర అంకితం అవుతున్నామని బీర్ల అనిత అన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చెయ్యాలి

*మోటకొండూర్ సెప్టెంబర్ 25 ప్రభాతవా*



మోటకొండూర్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయా లని,భారత జాతీయ మహిళా సమాఖ్య మోటకొండూర్ మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ అన్నారు. గురువారం మండలంలోని ముత్తి రెడ్డిగూడెం గ్రా మంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళ లందరికీ ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసినట్లుగా దసరా కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేయాలని లేనిచో చీరలు.అందని మహిళలు చాలామంది నిరుత్సాహానికి గురవు తారని ప్రభుత్వం పై తిరుగుబాటు మొ దల వుతుందని అన్నారు.ప్రజలకు అందించే ప్రతి పథకంలో నిబంధనలు పెట్టి లబ్దిదారులను తగ్గించడం మంచి పద్ధతి కాదని రాధమ్మ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలుగా మహిళలకు ఇస్తు న్న చీరలు తెలంగాణలో మహిళ లందరికీ ఇచ్చి మహిళలు గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళా సమైక్య సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు పసుల కమ లమ్మ, మంచాల పద్మ,బండి అనుసూర్య, మంచాల సత్యమ్మ ,పల్లపు మల్లమ్మ, మంచాల సువర్ణ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక వద్ద ప్రశాంత వాతావరణంలో యూరియా టోకెన్లు పంపిణీ



పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

*నూతనకల్.. సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంలోని క్లస్టర్ రైతు వేదికలో చిల్పకుంట్ల,ఎర్రపహాడ్, నూతనకల్ గ్రామాలకు చెందిన రైతులకు గురువారం ప్రశాంత వాతావరణంలో యూరియా టోకెన్లను పంపిణీ చేసినట్లు పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకుముందు అన్ని క్లస్టర్లకు చెందిన రైతులకు ఒకే దగ్గర టోకెన్లు ఇవ్వడంతో రైతులకు ఇబ్బంది ఏర్పడడంతో ఈ క్లస్టర్ విధానాన్ని అమలు చేయడం జరిగిందని,తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేటి నుండి అందించే యూరియాకు సంబంధించిన టోకెన్లను పంపిణీ చేయడం జరిగిందని,ఈ విధానంతో క్లస్టర్ పరిధిలోని రైతులు మాత్రమే రావడంతో టోకెన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయడం జరిగిందని, రైతు వేదికకు వచ్చిన ప్రతి రైతుకు టోకెన్లు అందజేయడం జరిగిందని దీనితో రైతులు సంతోషం వ్యక్తం చేశారని వారు తెలిపారు.ఈ పద్ధతిలోనే మండలంలోని ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు టోకెన్లను పంపిణీ చేయనున్నట్లు రైతు వేదికకు వచ్చే రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వచ్చి టోకెన్లు పొందగలరని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, ఎస్సై నాగరాజు,క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య,వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీలింగ్ భూముల సర్వేను పరిశీలించిన తహసిల్దార్



*.నూతనకల్.. సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న సీలింగ్ భూముల (ఎంజాయ్ మెంట్) సర్వేను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు గురువారం పరిశీలించి రైతులతో మాట్లాడారు.రైతులందరూ భూ విస్తీర్ణ సర్వే కోసం వచ్చిన టీము కు తమ హద్దులను సరిగ్గా చూపించి సహకరించగలరని,మీ భూమిపైన ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా తహసిల్దార్ కు తెలియజేయాలని కోరారు. కుటుంబంలో తగాదాలు ఉన్నట్లయితే ఆ కుటుంబానికి సంబంధించిన మొత్తం విస్తీర్ణం హద్దులను చూపించి కుటుంబంలోని సభ్యులకు ఎంత భాగము కావాలనే వివరాలను తహసిల్దార్ కి తెలియజేసినట్లయితే మీరు కోరిన విధంగా పట్టాలు పొందే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.రైతులంతా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భూ సమస్యకు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి పరిష్కరిస్తున్న ఈ కార్యక్రమానికి రైతులందరూ సహకరించి పట్టాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదలకు వరం లాంటిది



*నాగారం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*

కళ్యాణ లక్ష్మి ృ పథకం పేదలకు వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు గురువారం నాగారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాల కళ్యాణ లక్ష్మి ృ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ృ పథకం ఎంతో ప్రాముఖ్యతను చాటుతుందని తెలియజేశారు ఈ పథకం పేద కుటుంబంలో పుట్టిన మహిళ పెళ్లి చేయడానికి ఎంతో సహకారం చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షుడు తో దుసు లింగయ్య మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి కన్నెబోయిన వెంకట బిక్షం నాతి వీరమల్లు వ డ్ల కొండ వెంకన్న కసి రెడ్డి రామిరెడ్డి నా తి వెంకన్న యలమకంటి సోమన్న సలీం తహసిల్దార్ హరికిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య ఎంఈఓ వా సం ప్రభాకర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీగా రవికుమార్ ఎంపిక

*నాగారం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*



మండల పరిధిలోని ప నిగిరి గ్రామానికి చెందిన పంది రవికుమార్ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూపు వన్ ఫలితాల్లో డీఎస్పీగా ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ డీఎస్పీగా ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు డీఎస్పీగా రవికుమార్ ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఫార్మసీ డే సంబురాలు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్25(ప్రభాత వార్త )*

అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఫార్మసీ డే గురువారం వైద్యులు సిబ్బంది ఘనంగా జరుపుకొన్నారు తర్వాత ఫార్మాసిస్ట్ అనూష ను వైద్యాధికారి భూక్యా నగేష్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సన్మానించారు ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్ సూపర్ వైజర్ లలిత ఎంయల్ హెచ్ పి డాక్టర్ ఉదయ్, నర్సింగ్ ఆఫీసర్లు, సునీత కళమ్మ, నీరజ, శైలజ పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జాయుగేందర్ రావు జన్మదిన వేడుకలు

*తుంగతుర్తి. సెప్టెంబర్ 25. ప్రభాత వార్త*



మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జాయుగేందర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగానిరమేష్ గౌడ్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరా రూ అనంతరం శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. మండల నాయకులు తునికి సాయిల్ గౌడ్. గుండ గాని దుర్గయ్య. పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్. నడకమల్ల రవికుమార్. దేశ బోయిన హరీష్. గోపగాని వెంకన్న. అశోక్. నాగమల్లు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



# మసీద్ అభివృద్ధికి ఆర్థిక సహాయం చేసిన పిసిసి రాష్ట్ర కారయ్యదర్శి

*నాగారం సెప్టెంబర్ 25 ప్రభాత వార్త.*

మండల పరిధిలో ప నిగిరి గ్రామంలో అభివృద్ధి కొరకు పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఎర్ర యాదగిరి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం ను ముస్లింలకు గురువారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ లు,హిందువులు కలిసిమెలిసి ఉండాలని ఉద్దేశంతోనే ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు గ్రామంలో ఉన్న మసీదు కొత్త నిర్మాణంతో అభివృద్ధికి నోచుకోని మైనార్టీ సోదరులలో ఉత్సాహాన్ని నింపాలని సూచించారు గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తను ముందు ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రామిరెడ్డి ముస్లిం పెద్ద ఎండి యాకూబ్ అలీ మండల నాయకులు నాతి వెంకన్న రావుల సత్తయ్య గట్టు లక్షి ృ కాంత్ ముదిరెడ్డి శేఖర్ రెడ్డి బత్తుల కర్ణాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి ఆకారపు సోమయ్య యాట భాస్కర్ జంపాల జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



*తిరుమలగిరి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గురువారం నాడు ప్రారంభించారు మండలంలో ఉన్న రైతులందరికీ పశువులను ఎప్పటికప్పుడు పరీక్షలు చేయి చేయించుకోవాలని ఆయన అన్నారు రైతుకు పశువులే ముఖ్యమని అలాంటి పశువులకు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని డాక్టర్లు చెప్పిన మందులు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతినరేష్ పిఏసిఎస్ చైర్మన్ పి చంద్రశేఖర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి మార్కెట్ కార్యదర్శి సురేష్ కందుకూరి లక్ష ృయ్య జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు ఏడి లు డాక్టర్ రవిప్రసాద్ డాక్టర్ వెంకన్న ఎం డి ఎల్ డాక్టర్ నవీన్ డాక్టర్ నరేష్, డాక్టర్ మోనిక ప్రియదర్శిని, స్వప్న తదితరులు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీ హాల్లో పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం సంబరాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ హాజరై ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే మర్రిపాలు పట్టించాలని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తు అనేక వ్యాధుల నుండి రక్షి స్తుందని అన్నారు. సరే అయిన పోషకాహారం తీసుకున్నట్లయితే బిడ్డకు సరిపడా పాలు లభిస్తాయని అందరికీ పోషకాహారం అందాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కందుకూరి మంగమ్మ ఎండి ఖైరతా బేగం అంగన్వాడీ టీచర్లు శోభ ప్రభులారాణి ఫరీదా జ్యోతి కవిత అరుణ అండాలు స్వప్న మంజుల అశ్విని హేమలత పుష్పలత సునీత దణమ్మ వెంకటమ్మ సురక్షి త వీరమ్మ ఎల్లమ్మ సుజాత బూలి భూషణమ్మ ఝాన్సీ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

మండలంలోని మహాదేవపురం గ్రామంలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం ప్రభాకర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మాధవి, వి బి కే దండెం పుణ్యవతి, వేణుగోపాల స్వామి ధర్మకర్త దండెం రవీందర్, బీఆర్ఎస్వి



మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, ఎలిమినేటి స్వామి రెడ్డి ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి సుదర్శన హోమం



*మేళ్లచెరువు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయం శ్రేష్ట కామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సీతారామాంజనేయ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవములు సుదర్శన హోమములు సామూహిక కుంకుమ అర్చనలు ఘనంగా జరిగాయి అమ్మవారి శ్రీ కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధన్ శర్మ ,ధనుంజయ శర్మ ,భాను కిరణ్ శర్మ, ప్రసాదాచార్యులు మోహన్ కృష్ణ చార్యులు, వాసుదేవా చార్యులు ,బట్టర్ శేషు, స్వర్ణ యాజ్ వెంకట్ నారాయణ ,వాసుదేవ శివచార్య ,పవన్ కుమార్ చర్యలు, పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో పారిశుద్య కార్మికులుగా పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం మంజూరు చేసిన సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి చేతుల మీదుగా కార్మికులకు వర్షపు కోర్టులను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కేటాయించిన వార్డుల్లో నిత్యం పారిశుద్య పనులను చేపడుతూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, రఘుపతి, రవీందర్, హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, కవిత, నర్సింహా, అంజయ్య, పారిశుద్య కార్మికులు తదితరులున్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయ సాధన కోసం పాటుపడాలి

:మనోహర్‌రెడ్డి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



దీన్ దయాల్ ఉపాద్యాయ ఆశయ సాధన కోసం పాటుపడాలని బిజెపి రాష్ట్ర నాయకులు జి.మనోహర్‌రెడ్డి అన్నారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల సందర్భంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మొక్కలను నాటారు. వేడుకల్లో బిజెపి నాయకులు రామనగోని శంకర్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దూడల భిక్షం, ఆలె చిరంజీవి, కట్ట కృష్ణ, కడారి కల్పన, ముత్యాల భూపాల్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడవేరు పాండు, ఐలయ్య, వేణు, దశరథ, గుర్రం రవీందర్, రమాకాంత్, కొండల్; ఆకుల శ్రీనివాస్‌రెడినడ, అనంతరెడ్డి తదితరులున్నారు.

## వైభవంగా అట్ల బతుకమ్మ ఉత్సవం

*మేళచెరువు ప్రభాత వార్త సెప్టెంబర్ 26*



స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీ సిఐ నగర్ కాలనీలో ఆదివారం బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి, అనంతరం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్పత్తి ధరలకే చేనేత వస్త్రాల విక్రయం అభినందనీయం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే చేనేత వస్త్రాలను విక్రయించడం అభినందనీయమని చేనేత, జౌళీ శాఖ ఎడి అన్నదేవర శ్రీనివాసరావు అన్నారు. దండుమల్కాపురంలోని టెక్స్‌టైల్స్ పార్కులో విక్రయ కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో వస్త్రాలను ఉత్పత్తి ధరలకే విక్రయించడం అభినందనీయమన్నారు. ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిజిఐఐసి డిప్యూటీ జనరల్ మేనేజర్ భవాని మాట్లాడుతూ పార్కులను తమకు అప్పగిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, తెలంగాణ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఎం.గోపాలరావు, పార్కు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విజయ్‌కుమార్, టిజిఐఐసి-ఐలా సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.కెడి.ప్రసాద్, నిర్వాహకులు కె.కృష్ణమూర్తి, వేణు, రీజియా, చిట్టిబాబు, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## చౌటుప్పల్ సింగిల్‌విండో పర్సన్ ఇంచార్జీగా చింతల దామోదర్‌రెడ్డి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ సింగిల్‌విండో పర్సన్ ఇంచార్జీ చైర్మన్‌గా చింతల దామోదర్‌రెడ్డి గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల ప్రభుత్వం సహకార సంఘాలకు పదవీ కాలం ముగియడంతో చైర్మన్‌గఆ ఉన్న దామోర్‌రెడ్డిని పర్సన్ ఇంచార్జీగా ప్రకటించకుండా ప్రత్యేక అధికారిని కేటాయించారు. దీన్ని సవాల్ చేస్తూ దామోదర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించాగా కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. పదవీ బాధ్యతలను స్వీకరించిన దామోదర్‌రెడ్డిని డైరెక్టర్లు సత్కరించారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహారించాలని మునఇ్సపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్‌లు అన్నారు. స్వచ్ఛతా సేవహే సేవా కార్యక్రమంలో భాగంగా దివీస్ పరిశ్రమ ఆద్వర్యంలో వలిగొండ రోడ్డు నుంచి జాతీయ రహదారి వెంట పడేసిన చెత్తా చెదారాన్ని సుమారు 300 మంది పరిశ్రమ కార్మికులతో కలిసి గురువారం తొలగించారు. రహదారుల వెంట ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయరాదని సామూహికంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, పరిశ్రమ ఉద్యోగులు కె.శివప్రసాద్, లైజన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్, దివీస్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు తదితరులున్నారు.




## పోచమ్మ ఆలయంలో నాయకుల పూజలు

*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి, ఈదమ్మ తల్లి దేవతల నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొత్తుల శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జిల్కపల్లి అశోక్ రెడ్డి,వైస్ చైర్మన్ పాండాల రమేష్ గౌడ్, బాల్ రెడ్డి,వెంకటేష్ ,కరిషక నవీన్ ,సుదర్శన్ రెడ్డి, రాములు ,మైపాల్ రెడ్డి ,వెంకటయ్య ,బొట్టు శ్రీను ,జానీ ,రవి గౌడ్ , దేశం విజయ్ రుద్రవెల్లి దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కడిగళ్ళ బాబురావు, పంజాల వరలక్ష్మీ ్మ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, మాజీ అధ్యక్షులు కడెం బక్కయ్య, సీనియర్ నాయకులు చంద్రగాణి కొండల్ గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, రామిడి ఏళ్ల రెడ్డి, ఎండి అఫ్సర్ అలీ, మొల్గరం పాండు, ఆకుల శేషు హనుమంత్ రావు, పెంటబోయిన రాము, అరిగే వెంకటేశ్, సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరిగే శ్రీధర్, గంజి శివ,గంజి సాయి, పెంటబోయిన కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మొలిసిన కలుపు మొక్కలను తొలిగించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపెరడెంట్ లోకేశ్వర్ రెడ్డి, ఏపీఓ రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

*తిరుమలగిరి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.*

పెళ్లిలైన కొత్తజంటలకు కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం నాడు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేసుకుంటూ వస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రావాలన్నది ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు ప్రతి నిరుపేదకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు కొత్త రేషన్ కార్డులు తో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో పెళ్లయిన వారికి చెక్కులు అందజేశారు రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్సు బలపరిచి కాంగ్రెస్ అభ్యర్థులను



అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పిఎసిఎ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మూల అశోక్ రెడ్డి కందుకూరు లక్ష్మయ్య ఎంపీడీవో లాజర్ తాసిల్దార్ హరిప్రసాద్ కళ్యాణ్ లక్ష్మి ్మ చెక్కుల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్ట్ మధ్య అంగన్వాడీ టీచర్ల చలో హైదరాబాద్ ధర్నా విజయవంతం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్25(ప్రభాత వార్త )*



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ డిమాండ్లను నెరవేర్చాలని అలాగే అంగన్వాడీ పాఠశాలలాను ప్రాథమిక పాఠశాలలలో విలీనం చేయాలనీ తీసుకొన్న నిర్ణయం ఉపసంహరించు కోవాలని చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమం గురువారం చేపట్టారు జాజిరెడ్డిగూడెం మండలంలో ఉన్న కొంత మంది టీచర్లను సిబ్బందిని వారికీ సహకరించిన సి ఐ టీ యు నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు అయినా చాలా అంగన్వాడీ సిబ్బంది వేరు వేరుగా బయలుదేరి ధర్నాను విజయవంతం చేశారు. అర్వపల్లి పోలీసులు సి ఐ టీ యు నాయకులు ఈదుల వీరపాపయ్య మరియు అంగన్వాడీ సిబ్బందిని ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా మండల సెక్టార్ నుండి సీనియర్ టీచర్లు కె సునంద, జె నవనీత మరియు ఇతర సిబ్బంది హైదరాబాద్ వెళ్లి వారు ఆందోళనలో పాల్గొన్నారు

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి.



*.ఆత్మకూర్ (ఎస్) సెప్టెంబర్ 25 ప్రభాత వార్త.*

.గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు తిప్పర్తి గంగరాజు అన్నారు . గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హఫీజ్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు నాగమ్మ ,మాతంగి నాగయ్య మోరగుండ్ల వెంకన్న ,ఎడ్ల

## జిల్లా స్థాయి కబడ్డీ క్రీడత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 25(ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు దరూరి యోగనంద చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ ఆట పోటీల పోస్టర్ ను గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ ఎంపీటీసీ నర్సింగ శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో శిగ నసీర్ గౌడ్,నర్సింగ కృష్ణమూర్తి, వల్లాల ఖాజా, బింగి కృష్ణమూర్తి, నోముల నరేష్, పి సందీప్, కె సురేష్, ఎం అనిల్, ఎ యాదగిరి, యన్ మల్లేష్, కె సోమన్న, కె వెంకన్న, జె నరేష్, ఆర్ నరహరి, బి శేఖర్, ఎ లోకేష్, యన్ సాయి, సైదులు, నగేష్, యాదయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన విగ్రహ దాత లింగంపల్లి సైదులు దంపతులు



*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్25(ప్రభాత వార్త )*

శ్రీ యోగానంద లక్ష్మి ్మ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన అమ్మ వారికి సహకారం అందించిన దాతలు బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత లింగంపల్లి సైదులు స్వప్న దంపతులు, చీరల దాత మల్లెబోయిన యాదగిరి వనజ దంపతులు, సెంట్రింగ్ దాత మామిడి శ్రీను స్వరాజ్యం దంపతులు, సహకార దాత శివశక్తి గోల్డ్ షాప్ మధురామ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీరిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## రోడ్లు మరమత్తులు చేయాలని సిపిఎం నాయకుల నిరసన

*రామన్నపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

మండల కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లి బీటీ రోడ్లు, లింకు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వాటిని మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం మండల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ లు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి పలు గ్రామాలకు రాకపోకలు సాగించే బీటీ రోడ్లు, లింకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తూ నిరక్ష ్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పట్టణ కేంద్రంలోని మల్లికార్జున రైస్ మిల్ వద్ద, పాత ఎస్బిఐ బ్యాంకు వద్ద, రామన్నపేట పోలీస్ స్టేషన్ సమీపంలో, కొమ్మయిగూడెం వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. ఇటీవల ధ్వంసం అవుతున్న రోడ్లను సిపిఎం పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి కొంతమేరకు మరమ్మత్తులు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం రోడ్ల మరమ్మత్తుల సమస్య పరిష్కారం చేయడంలో పూర్తిగా నిరక్ష ్యం చేస్తున్నారని, ఇప్పటికైనా తగిన విధంగా స్పందించక పోతే ఈ నెల 26న ఆర్ అండ్ బి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, ఆముద ఆంజనేయులు, గంజి అశోక్ ,కడారి రాములు, వేముల మల్లేశం, బకీరు చిన్నయ్య, యాట విష్ణు, వేముల నిర్మల, బోళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ పోలీస్ దేశంలోని నెంబర్ వన్ పోలీస్.

*సూర్యాపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*




:జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి ప్రారంభించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పోలీసు గౌరవ వందనంతో ముఖ్యఅతిథి గారికి స్వాగతం తెలిపినారు. అనంతరం నూతనంగా నిర్మించిన పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్, పోలీస్ ఫిట్నెస్ సెంటర్ మరియు సీసీటీవీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లను రాష్ట్ర మంత్రివర్యులు ప్రారంభించారు అనంతరం సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు.ముందుగా జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ నేరాల నిర్మూలనలో, శాంతిభద్రతల రక్షణలో పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాల గురించి ముఖ్య అతిథి గారికి వివరించారు. జిల్లా పోలీస్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతియుత వాతావరణం అందించడంలో జిల్లా పోలీస్ శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో నమోదవుతున్న నేరాలు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు, కాలనీలు, విద్యాసంస్థల్లో తిరుగుతూ సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ పౌరులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వివరిస్తున్నాము, రోడ్డు భద్రత పట్ల జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న ప్రత్యేక ప్రణాళికలతో 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించాము అన్నారు, పోలీసు సిబ్బంది హోమ్ గార్డ్ నుండి ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేస్తున్నారని అత్యాధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకొని నేరాలను నియంత్రిస్తున్నామని ఈ సంవత్సరం 36 శాతం తీవ్ర నేరాలు తగ్గించాము అన్నారు. సైబర్ మోసాలు తగ్గించాం. గంజాయి నివారణలో పటిష్టంగా పని చేస్తున్నాము. మహిళా భద్రత పట్ల షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తున్నాయని వివరించారు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు ప్రజలకు సేవలు అందించడంలో జిల్లా పోలీసు నిరంతరం కృషి చేస్తుంది, శాంతియుత పరిపాలన అందించడంలో ఎక్కడ తగ్గకుండా పని చేస్తున్నాము అని ఎస్పీ తెలిపినారు. పోలీసు సంక్షేమం లో భాగంగా, ఆరోగ్యం కాపాడడంలో బుధవారం సెంటర్ క్యాంటీన్ ఏర్పాటు చేశాము, పోలీస్ ఫిట్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేశాము అని ఎస్పీ, వివరించారు. జిల్లాలో ఉన్న సిసి కెమెరాల ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా నేరాల నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని మంత్రి తెలిపారు.అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు సంక్షేమంలో భాగంగా బుధవారం,జిల్లాపోలీస్,కార్యాలయం నందు పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం, ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయంఅని,అభినందనీయమని జిల్లా ఎస్పీ , అభినందించారు. ఈ క్యాంటీన్ ద్వారా పోలీస్ సిబ్బందికి హోమ్ గార్డ్ నుండి ఎస్పీ వరకు ఆర్థికపరంగా నెలకు సగటున 3 నుండి 5 వేల రూపాయల వరకు ఆదామవుతుందని మంచి అంశం అని అన్నారు. జిల్లా పోలీస్ సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అయినా ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ అమలు చేస్తున్న పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమము అని దీని ద్వారా ఫలితాలు వస్తున్నాయని జిల్లా ఎస్పీని మరియు పోలీస్ సిబ్బందిని,మంత్రి అభినందించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ అని, తక్కువ జీతాలు ఉన్నప్పటికీ 24 గంటలు పనిచేస్తూ సమాజానికి పండగల సమయంలో, ఇతర సమయాల్లో నిరంతర భద్రత కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖ ప్రతిష్టంగా పనిచేస్తూ 20!! నేరాలను తగ్గించడం చాలా మంచి అంశమని రోడ్డు ప్రమాదాలు నిర్మూలించడం కోసం పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు ప్రభుత్వం కృషి చేస్తుంది, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి అని పోలీసు శాఖను ఆదేశించారు.ఈ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పి నరసింహ, అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డి సి ఆర్ బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, నాగారం సిఐ నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్, రైతు కమీషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఎస్ఐ లు సాయిరాం, సురేష్, అశోక్, రాజశేఖర్ ఉన్నారు.

# సిట్టింగ్ షాప్ లో గొడవను యూరియా వైపు మళ్లించిండ్రు

ఎమ్మెల్సీ శంకర్ నాయక్

*మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



గిరిజన యువకుల మధ్య మొదలైన వివాద నేపథ్యం తెలుసుకోకుండా... కనీస పరిజ్ఞానం లేకుండా మాజీ మంత్రి, బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు సోయి లేదు...సొల్లు వాగుతుండని ... బీఆర్ఎస్ నేతలు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మండిపడ్డారు. గురువారం మిర్యాలగూడ పట్టణ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాడిలో గాయపడిన మహిళ అమ్మలు తో పాటు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ తో కలిసి ఆయన మాట్లాడారు.నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట సిట్టింగ్ (బెల్ట్ షాప్) లో ఇద్దరి మధ్య మొదలైన గొడవను యూరియా పై మళ్లించి రాజకీయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు పరచి భూభారతి చట్టం తేవటంతో పాటు రేషన్ కార్డులు పంపిణీ చేసి సన్న బియ్యం అందిస్తూ చేస్తున్న పాలనను ఓర్వ లేక బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు యూరియా సాకుగా చూపుతూ అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. యూరియా సమస్యకు బీజేపీ కారణమైతే ప్రజా ప్రభుత్వాన్ని ప్రజల్లో తమ ప్రభుత్వాన్ని బీఆర్ ఎస్ బదనం చేసే కుట్ర చేస్తుందన్నారు. ఘర్షణపై పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించారు తప్ప ఎలాంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేదన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు. పొదిల శ్రీనివాస్, పగిడి రామలింగయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్. ఆవుల దేవేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్.ధనావత్ సిద్దు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కుక్కల సురేష్, తదితరులున్నారు.

# నేడు విడుదల కానున్న వైన్ షాపుల నోటిఫికేషన్

కలెక్టర్ సమక్షంలో రిజర్వేషన్ల డ్రా

గౌడ కులస్తులకు 21,ఎస్సీలకు 7, ఎస్టీలకు 1 చొప్పున రిజర్వ్

భారీగా సమకూరనున్న ప్రభుత్వ ఆదాయం

*భువనగిరి ,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

నేడో,రేపో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వైన్ షాపుగడువు ముగియకముందే నోటిఫికేషన్ జారీ కి సిద్ధమైంది . ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నేడు విడుదల కానుంది .కొష్తాపులకు దరఖాస్తు చేసుకునేందుకు బుధవారంనిర్ణయం తీసుకోగా నేడు గెజిట్ నోటిఫికేషన్ జిల్లాఎక్సైజ్ శాఖ అధికారులు విడుదల చేసేఏర్పాట్లలోనిమగ్నమయ్యారు .యాదాద్రి జిల్లాలో మద్యం షాపుల రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి తెలిపారు. రేపటి నుంచివచ్చే నెల 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామనిచెప్పారు. జిల్లాలో మొత్తం 82 షాపుల్లో ఎస్టీ 1,ఎస్సీ 7, గౌడ్స్ 21, జనరల్కు 53 రిజర్వేషన్లనుకలెక్టర్ హనుమంతరావు సమక్షంలో డ్రా తీసినట్లుతెలిపారు. వచ్చే నెల 23న లక్కీ డ్రా ద్వారా ఎంపిఉంటుందన్నారు. . అదే నెల 24 లోపు మొదటి కిస్తూ చెల్లించాల్సి ఉంది . డిసెంబర్ ఒకటి నుంచి కొత్త షాపులు ప్రారంభించడం జరుగుతుంది .త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలోజిల్లాలో ఉన్న వైన్ షాప్లకు దరఖాస్తులద్వారా భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది.జిల్లాలో వైన్ షాపుల దరఖాస్తుకు 3 లక్షల రూపాయల చొప్పున దరఖాస్తుఫీజు నిర్ణయించింది. జిల్లాలో 82 వైన్ షాప్ లో ఉండగా ప్రభుత్వ ఖజానాకు మొత్తం దరఖాస్తుల ద్వారా30 కోట్ల పైనే ఆదాయం వచ్చే అవకాశం ఉన్నట్లుతెలుస్తోంది. ఒక్కో షాపుకు 10 నుండి 30 దరఖాస్తులువచ్చినట్లయితే 3 లక్షల చొప్పున 30 కోట్ల పైనే ఆదాయం వచ్చే అవకాశాలు లేకపోలేదు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 ఎక్సైజ్ స్టేషన్లో ఉన్నాయి.భువనగిరి స్టేషను పరిధిలో 27, ఆలేరులో 22,రామన్నపేటలో 18, మోత్కూర్లో 15 మొత్తం 82 షాపులుఉన్నాయి. ఈ వైన్ షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, క గౌడ కులస్తులకు ప్రత్యేక రిజర్వేషన్ అవకాశం కల్పించారు. ఈ రిజర్వేషన్లనుగెజిట్ నోటిఫికేషన్ ద్వారా శనివారం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించనున్నారు. జిల్లాలో ఉన్న జనాభా ప్రాతిపదికన వైన్షాపులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. గౌడ్స్ కులస్తులకు 15 శాతం,ఎస్సీలకు 10 శాతం ,ఎస్టీలకు 5 శాతం చొప్పున షాపులను కేటాయించారు ..ఐదు వేలలోపు జనాభా కలిగి ఉంటే 50 లక్షలు, ఐదు వేల పైన నుంచి 50 వేల లోపు జనాభా కలిగినట్లయితే 55 లక్షలు, 50 వేల నుంచి 1,లక్ష జనాభాలోపు ఉంటే 60 లక్షలు ,లక్షనుంచి 5 లక్షల లోపు జనాభా కలిగినట్లయితే 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల లోపు జనాభా కలిగి ఉన్నట్లయితే 85 లక్షలు ,20 లక్షల పైన జనాభా కలిగినట్లయితే ఒక కోటి 10 లక్షల చొప్పున లైసెన్సు ఫీజును నిర్ణయించినారు. లాటరీ విధానములో షాపులను పొందిన దరఖాస్తు దారులు డిసెంబర్ 1,2025 నుంచి షాపులను ప్రారంభించాల్సి ఉంది. వీరి కాలపరిమితి నవంబర్ 30 ,2027 వరకు కొనసాగనుంది.

# తెలంగాణ మహిళల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు..

*.భువనగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



భువనగిరి జిల్లాలోని కలెక్టరేట్ లోని అన్ని శాఖల ఆధ్వర్యంలో ఐదవ రోజైన గురువారం బతుకమ్మ పండుగ సంబరాలు కలెక్టరేట్లో ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులు కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూఅదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహనిధి ద్వారా మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని తన నివాసంలో ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హనుమంత గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, ఎద్దు వెంకన్న, పరకాల అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, పాశం అనంత రెడ్డి, తొండల అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*బీబీనగర్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు గురువారం పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, వాటి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయ అని, పంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ ఏ ఈ లు వెంటవెంటనే ఫోటోలు తీసుస్తున్నారా , వాటి బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా ప్రతిరోజు లబ్ధిదారులతో కలిసి మాట్లాడాలి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



:గ్రామాలలో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ మొదటి లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, గురువారం మండలంలోని జలాల్ పూర్, మెహన్ నగర్, గౌస్ కొండ, రామలింగంపల్లి గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది, అనంతరం కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బంది గురిచేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు సన్న బియ్యం, నిరుద్యోగ యువత కు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని, వచ్చే స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, జడ్పీ చైర్మన్ల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్,కాసుల అంజయ్య గౌడ్, పడాల సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళ సమాజానికి మూలస్తంభం

*అడ్డగూడూరు, సెప్టెంబర్ 24 ప్రభాత వార్త:*

ఆరోగ్యవంతమైన మహిళల కుటుంబానికి, సమాజానికి మూలస్తంభం అని పీహెచ్‌సీ వైద్యాధికారి భార్గవి అన్నారు. గురువారం అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్యం ఉపకేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మహిళలకు ఆరోగ్యం పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. మహిళలు ఆరోగ్యం పైన శ్రద్ధ చూపాలని సూచించారు.



## పండిట్ దీన దయాల్ జయంతి వేడుకలు



ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 25

పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలను నల్లగొండ డ్వాబ్ అందుల సంస్థ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్క రావు సహకారంతో నకిరేకల్ లయన్స్ వృద్ధాశ్రమం ట్రస్ట్ లో లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులను శాలువాలతో సన్మానించారు . ఈ సందర్భంగా చొ క్కారావు మాట్లాడుతూ ఇంతకాలం నల్లగొండ అంధుల పాఠశాలను స్థాపించి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని , విద్యార్థుల సంఖ్య తగ్గిపోయినందున పాఠశాలను మూసివేయాల్సి వచ్చిందన్నారు ఇకనుండి తమ సంస్థ ఆధ్వర్యంలో విస్తృతమైన సేవాకార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. అందులో భాగంగా తొలి కార్యక్రమం తాటికల్లు వృద్ధాశ్రమంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్ రావు, బచ్చు పల్లి ప్రకాష్ రావు, నకిరేకల్ లయన్స్ క్లబ్ నవ్య క్లబ్ అధ్యక్షులు రేపాల సతీష్, ఎన్ రమాదేవి, డాక్టర్ వీరబ్రహ్మం, ట్రస్టు కార్యదర్శి యాదగిరి రెడ్డి, క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు, గుండ్లపల్లి నారాయణ, రఘునమ్మ శ్రీలత డ్వాబ్ ఉపాధ్యక్షుడు దేవి రెడ్డి లింగారెడ్డి, ఎ.యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో జర్నలిస్టు దే వేడుకలను నిర్వహించారు. జర్నలిస్టులను సన్మానించారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమం ఆవరణలో మొక్కలు నాటారు.

## దసరా విజయదశమి గ్రౌండ్ పనులు వేగవంతం.



....!!ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 25

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి తూర్పు ఈశాన్యం శ్రీనివాస ఫంక్షన్ హాల్ రూట్ లో అక్టోబర్ రెండవ తారీకు గురువారము జరుపుకోబోవు దసరా విజయదశమి పర్వదినం సందర్భంగా నకిరేకల్ మున్సిపల్ పాలకమండలి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది జెసిపి సహకారంతో గ్రౌండ్ మొత్తం శుభ్రం చేయిస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ చౌగొని రజిత శ్రీనివాస్,గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్,ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ వన్నాల పావని శ్రీనివాస్.15వ వార్డ్ కౌన్సిలర్ యాసారపులక్ష్మీ వెంకన్న,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందరూ సహకరిస్తే పారిశుద్ధంలో హుజూర్ గర్ కు అగ్రస్థానం

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 25,ప్రభాత వార్త:

పట్టణ ప్రజలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు సహకరిస్తే పారిశుద్ధం మెరుగుపరిచి తెలంగాణలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందు కు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛతా హి సేవ పారిశుద్ధం కార్యక్రమం లో భాగంగా పట్టణం లోని 15, 16 వ వార్డుల లో గల శ్రీను రైస్ మిల్లు నుండి హిందూ స్మశాన వాటిక మహాప్రస్థానం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదా రం, పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించి శుభ్రం చేశారు. అనంతరం చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ సందర్భంగా కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో ఉన్న చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వార్డులకు వస్తున్న చెత్త ట్రాక్టర్లలో వేయాలని వేయాలని సూచించారు.

ఈ కార్యక్ర మం లో శానిటరీ ఇన్స్ పె క్టర్ మేరీగ అశోక్ మున్సిప విభాగాల అధి పతులు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు వార్డ్ ఆఫీసర్లు, వాటర్ సప్లై సిబ్బంది ఎలక్ట్రీ షియన్లు, సానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజీయూలో ఎన్సిసి క్యాడేట్ల స్వచ్ఛభారత్



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఏక్ దిన్, ఏక్ ఘంట, ఏక్ సాథ్ పిలుపులో భాగంగా ఎన్సిసి క్యాడెట్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆవరణలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రపరచి స్వచ్ఛత ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్సిసి 31 వ బెటాలియన్ అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ డా సుధారాణి, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా ఆలయంలో అన్నదానం



నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 25

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని పాత శివాలయంలో కొలువై ఉన్న అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న పూజా కార్యక్రమాలలో భాగంగా పట్టణ కేంద్రానికి చెందిన యాద వెంకన్న గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఉత్సవాలకు సహకరిస్తున్నందుకుగాను ఆలయ అర్చకులు మురళి పంతులు ఆయనను ఘనంగా సన్మానం చేశారు స్థానికులు దోసపాటి విష్ణుమూర్తి, రాధారావు విజయలక్ష్మి, ఇదుకుళ్ళ బిక్షమయ్య, పబ్బతి శేఖర్, గర్రె కళావతి,కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళా జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



కట్టంగూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కట్టంగూరులో ఈనెల 28వ తేదీన నల్లగొండ జిల్లా శ్రామిక మహిళ సదస్సు నిర్వహించబడుతున్నదని, ఈ సదస్సుకు నల్గొండ జిల్లా 33 మండలాల నుండి శ్రామిక మహిళలు హాజరవుతున్నారని సిఐటియు మండల కన్వీనర్ పొడిచేటి సులోచన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో అందుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లో పనిచేసే స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించు కోవడానికి ఈ సదస్సు నిర్వహిం చబడుతుందన్నారు. ఈరోజు అసంగిటి తరంగాలైన భవన నిర్మాణం మురమురాల పారిశ్రామిక వాడలో మిల్లులలో, ఫంక్షన్ హాల్ లో, పనిచేసే మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లలో పనిచేసే గ్రామ పంచాయతీ మహిళా కార్మికులు ఆశా కార్యకర్తలకు, అంగన్వాడి టీచర్స్ అండ్ ఆయాలకు ఐకెపి వివో ఏలకు ఈ జీఎస్ లో పనిచేసే వాళ్లకు మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే మహిళా కార్మికులకు అందరికీ ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్య కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, శ్రామిక మహిళా కట్టంగూరు మండల కన్వీనర్ చెరుకు జానకి, ఆశ యూనియన్ అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, కార్మికులు శోభ, నరసమ్మ, రేణుక, ధనమ్మ పాల్గొన్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త :



దేవినవరాత్రుల ఉత్సవా ల్లో భాగంగా పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యము లో వాసవీ మందిరం లో కాత్యాయనీ అవతారము లో వున్న వాసవీ మాతకి కుంకుమ పూజ, లక్ష్మి గణ పతి హోమం, నవగ్రహ హో మం, పూర్ణాహుతి, మంగళ నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఒరు గంటి నర్సింహారావు, పోలి శెట్టి లక్ష్మి నర్సింహారావు ఒరుగంటి నాగేశ్వరరావు, ఈగ కోటేశ్వరరావు, వంకా యల పద్మ, నరసింహారావు మాశెట్టి చిరంజీవి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఆరేటి వెంకట లక్ష్మి, బూర్లె ప్రతాప్, ఎం. గణే ష్ డి.దయాకర్, హరి నాథ్ బాబు అనంత రాము లు, శోభారాణి, ఇందిర అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

## గ్రూప్ వన్ లో సీటీఓ గా ఉద్యోగం సాధించిన తహసిల్దార్ నాగార్జున రెడ్డి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ తహ సిల్దార్ గా పనిచేస్తున్న మండడి నాగార్జున రెడ్డి గ్రూప్ వన్ ఉద్యోగాల ఫలితాల ప్రకటనలో సీటీఓ (కమర్షియల్ టాక్స్ ఆఫీసర్) గా ఎంపికయ్యారు. అలాగే పట్టణానికి చెందిన దివంగత మాజీ కౌన్సిలర్ ఎరగాని గురవయ్య గౌడ్ కుమారుడు ఎరగాని నవీన్ కుమార్ గ్రూప్ వన్ లో ర్యాంకు పొంది మున్సిపల్ కమిషనర్ గా ఎంపికయ్యా రు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన తహసిల్దార్ నాగార్జున రెడ్డిని, ఎరగాని నవీన్ కుమార్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూపు I ఆఫీసర్లుగా ఎంపికైన ఇరువురికి సన్మానం



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

పట్టుదలతో చదివి ప్రతిభ ను ప్రదర్శించి గ్రూప్ వన్ పోటీ పరీక్ష లో మంచి ర్యాంకును పొంది సీటీఓ గా ఉద్యోగం పొందిన తహసిల్దార్ ఎం



నాగార్జున రెడ్డి, అలాగే మాజీ కౌన్సిలర్ ఎరగాని గురవయ్య గౌడ్ కుమారుడు ఎరగాని నవీన్ కుమార్లను ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఎరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు శాలువాతో గురువారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ ప్రాంతానికి చెందిన ఇరువురికి ఉద్యోగాలు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉంద న్నారు. వారు పొందిన ఉద్యోగా ల్లో రాణించి భవిష్యత్తు లో మరింత పదోన్నతి తో ముందు కు సాగాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయ ణ, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వ ర్లు, చిట్యాల అమర్ నాథరెడ్డి, చింతకాయల రాము, ఎస్ డి అజ్మతుల్లా, మీగడ రాములు, ఎరగాని శ్రీనివాస్, ఎరగాని భిక్షం, ఎరగాని గురవయ్య, చిమట సైదులు యాదవ్, బత్తిని వీర బాబు, బెల్లంకొండ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



మునుగోడు సెప్టెంబర్ 24 ప్రభాత వార్త

మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి (35), పోగుల సుభాష్ (38) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ సంఘటనపై బుధవారం తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు దురదృష్టకరమని, బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత సాయాన్ని అందించేందుకు చొరవ తీసుకుంటామని వారు తెలిపారు. బాధిత కుటుంబాల ప్రతీ ఒక్కరికీ రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయం పంపించారు. ఈ నగదును మాజీ సర్పంచ్ నడింపేల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి ౣ యాదయ్య, నిమ్మల స్వామి భీమగోని స్వామి, మాదగోని రుషిగౌడ్, భీమగోని ముత్యాలు, మాదగోని దేవలోకం, బొడ్డుపల్లి సత్తయ్య, బోయపల్లి శంకర్, బోయపల్లి వెంకన్న తదితరులు బాధిత కుటుంబాలకు అందజేశారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలి . .బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్సై కి పిర్యాదు



మునుగోడు సెప్టెంబర్ 25 ప్రభాత వార్త

శిలాఫలకం ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సత్యం అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిన సీసీ రోడ్లకు సంబంధించిన శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కావాలనే ధ్వంసం చేసిన ఘటన తీవ్ర ఆవేదన కలిగిస్తోందని ఈ ఘటనపై గురువారం బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎస్సై ఇరుగు రవికి గురువారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిలాఫలకాలను అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని తెలిపారు. శిలాఫలక ధ్వంసంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొని శేఖర్, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పొలగోని సైదులు గౌడ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, గజ్జెల బాలరాజు, ఐతగోని విజయ్, శరత్ బాబు, దోటి కరుణాకర్, జిల్లా నాయకులు బేరి గురుపాదం, ఐతరాజు పర్వతాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోని మల్లేష్, శీర్గ మల్ల అంజయ్య, యువజన నాయకులు ఐతరాజు శ్రీశైలం, రొమ్ముల రవి, ఈటీవీ రవి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు!!

దొంగల చెర నుంచి రూ.2.95 లక్షలు రికవరీ !! పోలీసులను సన్మానించి, కృతజ్ఞతలు తెలిపిన బాధితుడుచిట్యాల రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :చిట్యాల పట్టణ కేంద్రంలో మూడు నెలల క్రితం జరిగిన దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి మూడు నెలల క్రితం చిట్యాలలోని కెనరా బ్యాంక్ నుంచి రూ. 3లక్షలు డ్రా చేసుకుని తన ద్విచక్ర వాహనం సైడ్ బాక్స్ లో పెట్టగా దొంగలు అపహరించారు. ఈ ఘటనపై బాధితుడు చిట్యాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, సీఐ నాగరాజు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిందితులను ట్రేస్ చేసి పట్టుకొని రూ.2.95లక్షల నగదును తిరిగి రికవరీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రోత్సాహంతో పోలీసుల చేసిన కృషిని కొనియాడారు. బాధితుడు కోనేటి యాదగిరి గురువారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రవికుమార్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. సీఐ నాగరాజుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పి హెచ్ సి లో బతుకమ్మ సంబరాలు



మోటకొండూర్ సెప్టెంబర్ 25 ప్రభాత వా

మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పి హె చ్ సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిల్పిని, డి ఐ ఓ రామకృష్ణ ముఖ్య అతిథుగా పాల్గొన్నారు అనంతరం వారి చేతుల మీదుగా సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పీస్ డాక్టర్ హారిక, పార్వ తమ్మ,సి హెచ్ ఓ చక్రపాణి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనా రాయణ, హెచ్ ఇ ఓ నరసింహ, సూప ర్వైజర్స్ సుగుణ, అంజుమ్, ఎస్ టి ఎస్ జ్యోతి ,ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని, పద్మావతి, విజయ రాణి, ధనమ్మ, నిర్మల, అరుణ, వైద్య సిబ్బంది అంజయ్య, సైదులు, యాకయ్య, సందీప్, ఎల్టి సురేష్, డ్రైవర్ సురేష్, ఆయా జయమ్మ, వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ కు ఓల్డ్ ఏజ్ కిడ్స్

తుర్కపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవా



తుర్కపల్లి మండల పరిధిలో ఉన్న పేదవారైన సీనియర్ సిటిజన్ కు ఓల్డ్ ఏజ్ కిడ్స్ ను ఎస్సై తక్యుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ అనుసంధాన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రాచకొండ సిపి ఆదేశాల మేరకు గోల్డెన్ కేర్ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం కేర్ ఫర్ తోస్ ఊ కేర్డ్ అస్ అనే టాగ్ లైన్ ద్వారా కిడ్స్ ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## కాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనం

తుర్కపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవా



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవాసమతి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాత అమ్మవారు నాలుగవ రోజు కాత్యాయనీ దేవి అలంకారంలో అమ్మ వారికి భక్తులు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యుల వేదమంత్రోచనాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భూశెట్టి అశోక్ భాగ్యలక్ష్మి ౣ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారికి బెల్లం అన్నం నైవేద్యంగా సమర్పించారు . అమ్మవారికి తొమ్మిది రోజులపాటు నైవేద్యాలను గ్రామ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని, శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి ౣ మాత, వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత ,గ్రామస్తులు పాల్గొన్నారు



## మండలంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



తుర్కపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవా

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా 2025 లో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .స్వచ్ ఉత్సవం, ఏక్ దిన్, ఏక్ గంట ,ఏక్ సాత్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రామాలయం వీధులన్నీ శ్రమదానం చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శైలజ, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ ఫైనాన్స్ సెక్రటరీ దంపతులు

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 25 ప్రభాతవా

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౣనరసింహస్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రోజ్ కుటుంబ సభ్యులతో సహా గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం మర్యాదలతో వారిని స్వాగతం పలకగా ప్రధానాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వేద ఆశీర్వచనమండపంలో ఆశీర్వచనం చేసిన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మల్లాపురం గ్రామంలో స్వచ్ఛతోత్సవం

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 25 ప్రభాతవా

యాదగిరిగుట్ట మండలము మల్లాపూర్ గ్రామములో స్వచ్ఛతోత్సవంలో భాగంగా గురువారం పెద్ద ఎత్తున గ్రామస్థులందరి బాగస్వామ్యంతో ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమంలో శ్రమ దానం జరిగింది. పశువైద్యశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమములో గౌరవ ఎంపీడీఓ కే.నవీన్ కుమార్ , మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ , మాజీ ఎంపీటీసీ కర్రె వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ మాదవులు, ఎంపీవో ఎ స్.చంద్ర శేఖర్, ఏ పి ఓ లింగంపల్లి నర్సయ్య, ఐకేపీ ఏపీఎం, సీసీ, పంచాయతీ కార్యదర్శి ఈ.ఉపేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ, కారోబార్ శ్రీకాంత్, ఆశ వర్కర్స్, స్వయం సహాయక సంఘం సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

## పండిత్ దీన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుర్కపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవా



ప్తండిత్ దీన్ దయాల్ ఆశయ సాధనకు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏకాత్మ మానవ వాదం అనే మూల సిద్ధాంతంతో జనసంఘ పార్టీని స్థాపించి ప్రజాస్వామ్య జాతిని జాగృతం చేసిన మహోన్నత నాయకుడని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీ ౣనారాయణ, సేవా పక్షం మండల కన్వీనర్ మాలోత్ రమేష్ నాయక్, కందుకూరి చిన్న చలమయ్య, డొంకని రాజు గౌడ్, మేకల పాండు యాదవ్, ఆకుల భాస్కర్ పాల్గొన్నారు

## దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ వెంకటేశ్వర్లు

*రామన్నపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగో రోజైన గురువారం దుర్గామాత శ్రీ కాత్యాయని దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని గౌడ్స్ వాడలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మాంద్ర నరేష్ నవ్య దంపతుల ఆధ్వర్యంలో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని వారు అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు జెల్ల వెంకటేష్,



జాల అమరేందర్ రెడ్డి, బందారపు సాయి, చెరుకు ఉపేందర్, కూనూరు స్వామి, వర్కల నితిన్, అబ్దుల్ ఆరిఫ్, తాటిపాముల సాయికుమార్, చెరుకు శివకుమార్, మోటే మహేష్, బొల్లెద్దు వంశీ, రాపోలు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రెవెన్యూ అదరపు కలెక్టర్ వీరారెడ్డి

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 25 ,(ప్రభాత వార్త):*

భూభారతి రెవెన్యూ సదస్సులు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు, గురువారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని రెవెన్యూ అదరపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయగా 22 ఏ రిజిస్టర్ మరియు ఎస్ ఐ ఆర్ ఓటర్ మాపింగ్ వంటి పరిశీలించి, కార్యాలయ సిబ్బందికి తగు సూచనలను చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి




*భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*

కనుముక్కల నుండి పోచంపల్లికి వెళ్లే దారిలో డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. వలిగొండ నుండి పోచంపల్లి మండల కేంద్రానికి రావాలంటే కనుముక్కల, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, దంతూరు, భీమనపల్లి మీదగా ప్రయాణించాల్సింది ఉంటుంది, గత మూడు సంవత్సరాలుగా పాలకుల నిరక్ష్యంతో రోడ్లన్నీ గుంతలమయం, డ్రైనేజ్ వ్యవస్థతో ప్రమాదకరంగా మారిందని వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేసి డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రసాదం విష్ణు, మంచాల మధు,నీలకంటి జంగయ్య, కల్కూరి బిక్షపతి, కోట జనార్ధన్ రెడ్డి, కల్కూరి బిక్షపతి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, మేకల నరసింహ, భూపాల్ రెడ్డి, సామ నర్సి రెడ్డి, పాపిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నూకల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల రిజర్వేషన్ల ఖరారు

*మోత్కూర్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

మోత్కూర్ సర్కిల్ పరిధిలోని 15 దుకాణాలకు గాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తీసిన రిజర్వేషన్ల ప్రాతిపదికలో మోత్కూర్ సర్కిల్ పరిధిలో నాలుగు దుకాణాలు గౌడ్స్ కు, ఒక దుకాణం ఎస్సీ రిజర్వేషన్లు కేటాయించబడినది. ఇందులో మోత్కూర్ మండలం లో రెండు, గుండాల మండలం పరిధిలో ఒక దుకాణం, వలిగొండ మండల పరిధిలో ఒక దుకాణం గౌడ రిజర్వేషన్లు కేటాయించగా వలిగొండ మండల పరిధిలోని ఒక దుకాణం ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ల కేటాయింపు జరిగినట్లు మోత్కూర్ ఎక్సైజ్ సిఐ కె రవి చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## దుర్గామాత సేవలో మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



మండలంలోని పారుపల్లి గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం నిర్వహించిన దుర్గామాత పూజలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆయన గ్రామానికి వచ్చి పూజలో పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మందడి రామకృష్ణారెడ్డి, బూడిద రాములు, సోమరాజు, రంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేముల అశోక్

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టిన వేముల అశోక్ మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో పటిష్టం చేయడమే ఏకైక లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. పేద ప్రజలే లక్ష్యంగా బిజెపి అందిస్తున్న పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి ,కాదూరి అచ్చయ్య, చంద మహేందర్ గుప్తా, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్లు,నర్ల నర్సింగ్ రావు,పడమటి జగన్మోహన్ రెడ్డి, మాయాదశరథ,గూడూరు నరోత్తమ్ రెడ్డి,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి ,కె కృష్ణ, తడిసిన మల్లారెడ్డి, మేడి కోటేష్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మండల అధ్యక్షుడు చీర్లా సురేష్ రెడ్డి,జనగామ కవిత నర్సింహా చారి,మధురి,మంగు నర్సింహ్మా రావు ,పట్టణ నాయకులు,ఉడుత భాస్కర్, కొల్లుజు శ్రవణ్, బెజ్జంకి రామకృష్ణ రెడ్డి,కొలిచెలిమి మల్లికార్జున్,రత్నాపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జానకమ్మ చెరువులో ప్రత్యేక పూజలు



*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని జానకమ్మ చెరువు నిండి అలుగుపోస్తున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులు చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, ఎండి. అక్బర్ అలీ, నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, రాసమల్ల యాదయ్య, అంతటి స్వామి, బద్దం అంజయ్య, రైతులు తదితరులున్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను నారాయణపురంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, బండమీది కిరణ్, నందగిరి జగత్, గొల్లూరి యాదగిరి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఎలిజాల శ్రీను, సుర్వి వెంకటేశం, జక్కర్తి నర్సింహ, లక్ష్మీనారాయణ, ఉప్పాగుల గిరిబాబు, గంజి సునిల్, శ్రీనివాస్, పందుల వెంకటేశం, అనిల్ తదితరులున్నారు.

## తెలంగాణ భాష సమగ్ర పరిశీలన గ్రంథ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*



:తెలంగాణ భాష సంస్కృతి మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో దేవులపల్లి రామానుజారావు సమావేశ మందిరంలో గురువారం ఆచార్య గంట జలంధర్ రెడ్డి సంపాదకత్వం వహించిన తెలంగాణ భాష సమగ్ర పరిశీలన గ్రంథ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను భువనగిరి పట్టణ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, ఎడ్ల రాజేందర్ రెడ్డి, రాచమల్ల రమేష్, మంచుకంటి కృష్ణమూర్తి లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## గోపాలమిత్ర సభ్యులకు ఘనంగా సన్మానం

*భువనగిరి, సెప్టెంబర్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త*

గోపాలమిత్రుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆలేరు క్లస్టర్ గోపాలమిత్రులకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వంగూరు గోవిందు, గౌరవ అధ్యక్షుడు పి. రాములు, సూపర్ వైజర్ భానుచందు సమక్షంలో క్లస్టర్‌కు చెందిన 30 మంది గోపాలమిత్రులను సన్మానించారు.ఈ సందర్భంగా బాలకిషన్, రామచంద్రు, కుమార్, నరేష్, సుధాకర్, సోమశేఖర్, చంద్రశేఖర్, కృష్ణ, శీను, వీరునాయక్, మైత్రిలు, సామి, మహేష్ తదితరులు పాల్గొని సన్మానించారు.జిల్లా అధ్యక్షుడు వంగూరు గోవిందు మాట్లాడుతూ గోపాలమిత్రులు పశుసంవర్ధక రంగంలో చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణ, కృత్రిమ ప్రేరణలు, గ్రామీణ స్థాయిలో రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయంపై వారి పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.

# నిరుపేదల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్సే ప్రభుత్వానిదే

: ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

బొమ్మలరామారం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

: నిరుపేదల సొంత గృహ కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం ఇందిరమ్మ లబ్ధిదారులు మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గృహప్రవేశానికి ఆయన గృహాన్ని ప్రారంభించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని దానికి నిదర్శనమే గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల జాతర మొదలైందని ఆలేరు నియోజకవర్గంలో ఏ గ్రామంలో అయితే మొదటగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసి గృహప్రవేశం చేస్తారో వారికి పట్టు బట్టలు యాటపోతును బహూకరిస్తానని మాట ఇచ్చానని దాంట్లో భాగంగా నేడు తిరుమలగిరి గ్రామంలో గృహప్రవేశం చేస్తున్న వారికి అలాగే ఇస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పేదలు ఇల్లులు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి సొంతింటి కల నెరవేరిందని త్వరగా అందరూ ఇల్లులు పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయాలని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని శివ

# మార్కెట్ కార్మికులకు దుస్తులు పంపిణీ

తిరుమలగిరి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.

తిరుమలగిరి మార్కెట్ లో పనిచేస్తున్న మార్కెట్ కార్మికులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం నాడు మార్కెట్లో దుస్తులు పంపిణీ చేశారు మార్కెట్లో 417 మంది హమాలీలు 26 దడువాయిలు 80 మంది స్వీపర్లు కమిషన్ మరియు ఖరీదు దారులు గుమస్తాలతో కలుపుకొని దాదాపుగా 1000 మంది వరకు మార్కెట్ కోసం పనిచేస్తున్నారని అన్నారు మార్కెట్ ద్వారా వీరందరికీ జీవనోపాధి అవుతుందని చెప్పారు తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి మార్కెట్ ను గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ వన్ గా మార్పిస్తానని ఆయన అన్నారు గ్రేడ్ వన్ గా మారడం వల్ల మార్కెట్కు చాలా లబ్ధి చేకూతుందని మార్కెట్లో పనిచేస్తున్న మహిళా కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ యొక్క పిల్లలను మంచిగా చదివించి ఉన్నతంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు మార్కెట్కు ఇప్పటికే ఒక కోటి 90 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి సభాధ్యక్షులుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పై నరేష్ పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూలా అశోక్ రెడ్డి సంకెపల్లి నరసింహారెడ్డి సామాఅంజనేయులు డైరెక్టర్లు రాపాక సోమేష్ దొడ్డ రమేష్ వేణు రావు మార్కెట్ కార్యదర్శి సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య కోర్సులలో శిక్షణ పొందాలి

సెప్టెంబర్ 25 ప్రభాత వార్త.

విద్యార్థులు లు వృత్తివిద్య కోర్సులలో శిక్షణ పొందాలి అని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు అన్నారు మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్ లో ఉన్న విద్యార్థులకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నవీన్ బ్యూటీ పార్లర్ లో వృత్తి విద్య కోర్సులపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి వృత్తి విద్య కోర్సులలో శిక్షణ పొందినప్పుడే విద్యార్థులన్నీ నైపుణ్యత బయటపడుతుందని సూచించారు దానివలన విద్యార్థులు స్వయం ఉపాధి పొందవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యూటీ పార్లర్ నిర్వాహకులు విజయలక్ష్మి ఒకేషనల్ కోఆర్డినేటర్ కిషన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం సెప్టెంబర్ 25 ప్రభాత వార్త.

గర్భిణీలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎన్ఎం లక్ష్మీ మబాయి అన్నారు గురువారం నాగారం మండల పరిధిలోని వ స్తాల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక హారం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రమీల అంగన్వాడీ టీచర్లు వడ్లకొండ మంజుల మేడే సుశీల సిహెచ్ చంద్రకళ కమల గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో బేతాళ లక్ష్మయ్య మల్యాల లో మండలంని రామలింగంపల్లి గ్రామ శివారులో ఉన్న షేక్ మేట్ ఆప్టిమస్ కంపెనీ ఆధ్వర్యంలో ఇచ్చిన వాటర్ ఫిల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో... మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ రాజేష్ పైలెట్ గ్రామ శాఖ అధ్యక్షులు సాదుల ప్రవీణ్ మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. సీనియర్ నాయకులు మర్రి భగవంతు. రెడ్డి రామిడి. జంగారెడ్డి మర్రి కృష్ణారెడ్డి.మర్రి నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి ఆగం రెడ్డి. నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డిమహిళా నాయకురాలు పావని రెడ్డి. ధీరావత్ సునీత. మాజీ సర్పంచ్ కవిత. పాల్గొన్నారు.

# కాత్యాయని దేవిగా ప్రజలకు దర్శనమిచ్చారు

తిరుమలగిరి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా నాలుగవ రోజు గురువారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భాస్కర్ చర్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాత్యాయని దేవిగా అలంకరణ చేయించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మార్కెట్ కార్యదర్శి సురేష్ కమిటీ నిర్వాహకులు పై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ లక్ష్మయ్య రవీందర్ రెడ్డి రాము గౌడ్ రాములు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలు అనుసరణీయం.

సూర్యాపేట,(రూరల్): సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

:పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలు అనుసరణీయం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామారం గ్రామంలో ముక్కాముల ఎల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పు శ్రీనివాస్ అధ్యక్షతన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పండిత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పండిత్ గొప్ప మానవతావాది అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొండికత్తి శివాజీ, మండల ఉపాధ్యక్షులు తాండ అంజయ్య,మండల కార్యదర్శి వల్స శ్రీనివాస్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కొలిశెట్టి రుక్మారావు, రామారం గ్రామ మాజీ సర్పంచ్ పేరెల్లి శ్రీ రాములు, మట్టపల్లి సైదులు, బోడ కొండయ్య కాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు పారదర్శకమైన సేవలు అందించాలి:

మిర్యాలగూడ. సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి స్థలం కలను సాకారం చేసేందుకు స్థిరాస్తి వ్యాపార మధ్యవర్తులు వినియోగదారులకు నమ్మకమైన పారదర్శకమైన సేవలు అందించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మిర్యాలగూడ డివిజన్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరాస్తి వ్యాపారులకు వినియోగదారులకు మధ్యవర్తులుగా వ్యవహరించి పూర్తి పారదర్శకమైన వ్యాపార లావాదేవీలు నిర్వహించడంలో సహకరిస్తే మధ్యవర్తుల అసోసియేషన్ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్వయం ఉపాధికి దోహదపడే స్థిరాస్తి మధ్యవర్తులు నిజాయితీగా వ్యవహరించి వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి స్థలం పై పూర్తి నమ్మకం కలిగిన తర్వాతనే చూస్తేనే సమాజంలో మన విలువలు పెరుగుతాయన్నారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య మాట్లాడుతూ సంకల్పంతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.నూతన కార్యాలయం ఏర్పాటు పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి చిరంజీవి, పసుపులేటి శ్రీనివాస్, అంజిబాబు, దేశి రామ్ నాయక్, విజయ్ కుమార్, కోటేశ్వరరావు, శ్రీనివాస్, మాధవరెడ్డి,.వెంకటేశ్వర్లు, శ్రీను, పార్థసారధి తదితరులు న్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులుగా మైసగోని

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:




మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్.జి.టి గా పనిచేస్తున్న మైసగోని కృష్ణ కు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారు అందజేసే జాతీయస్థాయి టీచర్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది, మైసగోని కృష్ణను ప్రధానోపాధ్యాయులు మధుబాబు, ఉపాధ్యాయ బృందం అభివందనలు తెలియజేశారు.

# ఘనంగా గిరి ప్రదక్షణ వేడుకలు

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

భువనగిరి మండలం నామాత్ పల్లి గ్రామంలోని శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గురువారం గిరి ప్రదక్షణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించిన ప్రత్యేక పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి తెలిపారు.

# వృద్ధుల కోసం గోల్డెన్ కేర్




అడ్డగూడూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

:రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం గోల్డెన్ కేర్ అనే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 5 మంది 70 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఓల్డ్ ఏజ్ కిట్స్ ఎస్ఐ వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు గోల్డెన్ కేర్ అనే ప్రత్యేక కార్యక్రమంతో వయోవృద్ధుల యోగక్షేమాలు తెలుసుకుంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వర్, కానిస్టేబుల్ మహేష్, లింగమల్లు, జాన్సి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నివాస భవనాలు ప్రారంభించిన మంత్రి

సూర్యాపేట, సెప్టెంబర్ 25,



పనిచేసే చోటనే ఉద్యోగులకు గృహ సముదాయాలు ఉండటంవల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఆవరణలో 8 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,డిఆర్వో, జిల్లా అధికారుల నివాస భవనములను ప్రారంభించారు.పర్యాటక సంస్థ కార్పొరేషన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్ రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.